కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 33 విశాఖపట్నం, 09 నవంబరు 2023 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ఓట్ల గల్లంతుపై అధికార, విపక్షాల పోటాపోటీ ఫిర్యాదులు

ఆంధ్రప్రదేశ్ లో ఓట్ల గల్లంతు పంచాయతీ కొనసాగుతుంది.. సుమారు ఆరు నెలలుగా తెలుగుదేశం పార్టీతో పాటు అధికార వైసీపీ కాంగ్రెస్ పార్టీ కూడా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదులు చేస్తున్నారు. తమ పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారంటూ రెండు పార్టీలు ఎవరికి వారు ఆరోపణలు చేస్తున్నారు. అంతేకాదు రెండు నెలల క్రితమే రెండు పార్టీల నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదులు చేసాయి. అయితే రాజకీయ పార్టీల నుంచి వస్తున్న ఫిర్యాదులపై కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కూడా చర్యలు తీసుకుంటున్నారు. బోగస్ ఓట్లు, ఒకే డోర్ నెంబర్‌తో వందలాది ఓట్లు ఉండటం, మనుషులు లేకున్నా ఓటర్ ఐడీలు ఇస్తున్నారంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధారాలతో సహా సీఈవోకు సమర్పించారు.

మరోవైపు

(మిగతా 2లో)

వైజాగ్ పరిపూర్ణ ఆకర్షిత నగరం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరం ఆకర్షిత నగరంగా అందరిని ఆకట్టుకుంటూ ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా వుందని అమెరికాకు చెందిన కేరమెల్ సిటీ గౌరవ మేయర్ జేమ్స్ బ్రైవర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన ఆర్.కె. బీచ్ కాళీమాత ఆలయం ఎదురుగా బీచ్ నందు జివిఎంసి ఏర్పాటు చేసిన "స్వచ్ఛత ఇకో-వైజాగ్ అవార్డు" (SEVA అవార్డు) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్లు జియ్యాని శ్రీధర్, కట్టమూరి సతీష్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేరమెల్ సిటీ మేయర్ మాట్లాడుతూ, విశాఖ నగరం ప్రపంచంలోనే ఆకర్షనీయ నగరాలలో ఒకటిగా నిలిచిందని, ప్రకృతి పరంగా విశాఖ నగరం పర్యాటకులను ఆకర్షిస్తుందని అన్నారు. విశాఖ నగర అందాలు ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయన్నారు. జివిఎంసి అమలు చేస్తున్న స్వచ్ఛత ఇకో-వైజాగ్ కార్యక్రమాల ద్వారా విశాఖ నగరానికి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో కూడా గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ స్వచ్ఛత ఈకో

(మిగతా 2లో)

సీఎం జగన్, సీబీఐకు తెలంగాణ హైకోర్టు నోటీసులు..!

సీబీఐకు తెలంగాణ హై కోర్టు నోటీసులు జారీ చేసింది. జగన్ పైన సీబీఐ నమోదు చేసిన కేసులపై మాజీ ఎంపీ హరిరామ జోగయ్య వేసిన పిల్ పైన బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. సీజే జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్వి శ్రావణ్ కుమార్ ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోపే సీఎం జగన్ కేసులు తేల్చేలా ఆదేశాలివ్వాలని హరిరామ జోగయ్య తన పిటిషన్ లో న్యాయస్థానాన్ని అభ్యర్థించారు.

సీజే జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ ఎన్ వి శ్రావణ్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిల్‌గా పరిగణించేందుకు రిజిస్ట్రీ పేర్కొన్న అభ్యంతరాలపై విచారణ జరిగింది. పిల్‌లో నవరత్నాలను హైకోర్టు పరిగణలోకి తీసుకుంది. జోగయ్య తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ వాదనలతో తెలంగాణ హైకోర్టు ఏకీభవించింది. ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా పరిగణించేందుకు న్యాయస్థానం అంగీకారం తెలిపింది. హరిరామజోగయ్య పిల్‌కు సంబంధించి

(మిగతా 2లో)

ఎన్నికల్లో ఉచిత హామీలు ఇచ్చేముందు ఆలోచించక్కర్లేదా?

ఎన్నికల్లో ఉచిత హామీలకు తాను పూర్తిగా వ్యతిరేకమని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీలను నెరవేర్చగలమా? లేదా? అందుకు తగిన ఆర్థిక వనరులు ఉన్నాయా? అని అంచనా వేయకుండానే పార్టీలు ఉచిత హామీలు గుప్పిస్తుంటాయని విమర్శించారు. దేశంలో పేద, మధ్య తరగతి, అంతకంటే దిగువన ఎంతోమంది జీవిస్తున్నారని పేర్కొన్న ఆయన.. పేదలకు ఉచిత ఆహార ధాన్యాల పంపిణీ హామీపై మాత్రం హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని హామీని స్వాగతిస్తున్నట్లు చెప్పారు.

దేశరాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యంపై మాట్లాడుతూ.. కాలుష్య నియంత్రణ ఒక్క ఢిల్లీ ప్రభుత్వానిదే కాదని, కేంద్రంతోపాటు పక్క రాష్ట్రాలూ బాధ్యత తీసుకోవాలన్నారు. ఢిల్లీలో అన్ని రాష్ట్రాల ప్రజలు జీవిస్తున్నారని, రాష్ట్రాలలో సమన్వయం చేసుకుంటూ కాలుష్య నియంత్రణకు కేంద్రం చర్యలు తీసుకోవాలని వెంకయ్యనాయుడు కోరారు.

విశాఖపట్నంలో సిజిహెచ్ఎస్ స్టేట్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): బిజెపి రాజ్యసభ సభ్యుడు (ఎంపి) జివిఎల్ నరసింహారావు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి సుధాంష్ పంత్‌ను కలుసుకుని విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయంతో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక సిజిహెచ్ఎస్ స్టేట్ డైరెక్టరేట్ ఏర్పాటు కోసం జోక్యం చేసుకోవాలని కోరారు. విశాఖపట్నంలో ప్రస్తుతం ఉన్న సిజిహెచ్ఎస్ సౌకర్యాలు సరిపోవని, కొత్త వెల్‌నెస్ సెంటర్లు మంజూరు చేయాలని ఎంపి జివిఎల్ నరసింహారావు డిమాండ్ చేశారు.

2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తర్వాత కూడా హైదరాబాద్‌లో సిజిహెచ్ఎస్ కార్యాలయం కొనసాగుతున్న కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని మరియు ముఖ్యంగా విశాఖపట్నంలోని సిజిహెచ్ఎస్ కార్డుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపి జివిఎల్ నరసింహారావు తెలియజేసారు. దేశంలోని ప్రతి రాష్ట్రానికి ప్రత్యేక సిజిహెచ్ఎస్ రాష్ట్ర కార్యాలయం వుందని, హైదరాబాద్ నుంచి సిజిహెచ్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని ఎపికి తరలించాల్సిన అవసరం ఉందని ఎంపి జివిఎల్ నరసింహారావు లేఖలో పేర్కొన్నారు.

విశాఖపట్నంలో కనీసం మరో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు తక్షణమే అనుమతి ఇవ్వాలని, సిజిహెచ్ఎస్ కార్యకలాపాలకు తగిన సిబ్బందిని నియమించాలని ఎంపి జివిఎల్ కోరారు.

విశాఖపట్నంలో

(మిగతా 2లో)

కేజీహెచ్‌లో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కింగ్ జార్జ్ ఆసుపత్రిలో సిఎస్ఆర్ బ్లాక్ లో నిరంతరం విద్యుత్ ఉండేలా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా.ఎ మల్లికార్జున అన్నారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ మల్లికార్జున సి ఎస్ ఆర్ బ్లాక్ లో నూతన సోలార్ పవర్ ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోగులకు అందించే వైద్యసేవలతో పాటు, రోగులకు, వారి సహాయకులకు అవసరమైన మౌళిక వసతులపై కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రజలతోపాటు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చే రోగులకు కూడా సకాలంలో వైద్య సేవలు అందజేస్తున్న కింగ్ జార్జ్ ఆసుపత్రిలో మరింత మెరుగైన వసతులు కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నామని, దీనిలో భాగంగానే ఏ ఆర్ మిట్టల్ నంస్థ సి ఎస్ ఆర్ నిధులు రూ. 50 లక్షలతో 120 కె.వి సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏఆర్ మిట్టల్ సంస్థ సహకారంతో ఇలాంటి సోలార్ ప్లాంట్ విక్టోరియా ఆసుపత్రిలో రూ.50 లక్షలతో త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. అదేవిధంగా మరో రూ.50 లక్షల నిధులతో చిన్నపిల్లల వసతి గృహాలను కూడా ఏ ఆర్ మిట్టల్ సంస్థ సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ రేడియాలజీ దినోత్సవం సందర్భంగా రేడియాలజీ డిపార్ట్మెంట్ లో వైద్యులందరికీ అభినందనలు తెలియజేశారు.

కె.జి.హెచ్ కు శాశ్వత వెంచిలను విరాళం చేసిన లయన్స్ క్లబ్ సహకారంతో కేజీహెచ్ లో రోగుల సౌకర్యార్థం వివిధ వార్డుల్లో రూ. 50 వేలు విలువ గల శాశ్వత వెంచిలను జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లికార్జున ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ ఆలోక్ కుమార్, ఆంధ్ర మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ బుచ్చిరాజు, డా.రాధాకృష్ణ, డా.సునీల్ కుమార్, డా ప్రసాద్,ఆర్ఎంఓ మిట్టల్ నిప్పన స్టీల్ ఇండియా లిమిటెడ్ వైజాగ్ ఆస్పైరెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రవీంద్రనాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఏం మహేష్, లైన్స్ క్లబ్ వైస్ గవర్నర్ సూర్య ప్రకాష్, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు క్వాష్ పిటిషన్లో సుప్రీం తీర్పుపై సస్పెన్స్

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనపై నమోదైన ఎఫ్ఐఆర్, రిమాండ్ ను క్వాష్ చేయాలని కోరుతూ టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో తీర్పుపై ఉత్కంఠ పెరుగుతోంది. ఈ కేసులో గత నెలలోనే వాదనలు పూర్తి కావడంతో తీర్పును రిజర్వు చేసిన సుప్రీంకోర్టు ఇప్పుడు దాన్ని వెలువరించేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబుపై నమోదైన అన్ని కేసులకు సెక్షన్ 17ఏ వర్తిస్తుందా లేదా అన్న దానికి ఈ తీర్పు సమాధానం కాబోతోంది.

చంద్రబాబుపై స్కిల్ కేసులో నమోదు చేసిన ఎఫ్ఐఆర్, రిమాండ్ క్వాష్ చేయాలంటూ దాఖలైన పిటిషన్ పై విచారణ సందర్భంగా ఆయనకు సెక్షన్ 17 వర్తిస్తుందా లేదా అన్న దానిపై తీవ్ర వాదోపవాదాలు సాగాయి. సుప్రీం విచారణలో ఇరువైపులా న్యాయవాదులు పలు పాత తీర్పుల్ని ప్రస్తావిస్తూ తమ వాదనను అంగీకరించాలని పట్టుబట్టారు. దీంతో వాదోపవాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం... తీర్పును మాత్రం వాయిదా వేసింది. అయితే తేదీని మాత్రం ప్రకటించలేదు.

కానీ తాజాగా ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ కోరితే, ముందు క్వాష్ పై తీర్పు ఇచ్చి ఆ తర్వాత దీన్ని విచారిస్తామని తెలిపింది. దీంతో ఇవాళ క్వాష్ పిటిషన్ పై తీర్పు ఇచ్చి రేపు ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పై విచారణ చేపడుతుందని అంతా భావించారు. కానీ ఇవాళ తీర్పు మాత్రం వెలువడలేదు. ఈ నేపథ్యంలో రేపు ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ తీర్పు వెలువరించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆ తర్వాతే ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పై విచారణ చేపట్టనుంది.

చంద్రబాబుపై ఈ ఏడాది సెప్టెంబర్ 10న స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో ఏపీ సీఐడీ ఎఫ్ఐఆర్ నమోదు చేసి అర్ధరాత్రి ఆయన్ను నంద్యాలలో అరెస్ట్ చేసింది. అక్కడి నుంచి విజయవాడకు తీసుకొచ్చి ఏసీబీ కోర్టులో హాజరుపర్చింది. అనంతరం ఏసీబీ కోర్టు చంద్రబాబుకు రిమాండ్ విధించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు. అక్కడ 52 రోజుల రిమాండ్

(మిగతా 2లో)

లారీని ఢీ కొన్న బైక్

యస్సీ చొరవతో ప్రాణాపాయంలో ఉన్నక్షతగాత్రులకు సీపీఆర్

ఏలూరు: పోలీస్ ఉన్నతాధికారి మానవతను చూపించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయాలపాలై ఆపదలో ఉన్న వ్యక్తులను చూసిన ఆ జిల్లా ఎస్పి చలించిపోయారు. వెంటనే చికిత్స అందించే చర్యలు చేపట్టారు. స్వయంగా అంబులెన్సుకు కాల్ చేసి క్షతగాత్రులను రక్షించేందుకు ప్రయత్నించారు. పశ్చిమగోదావరి జిల్లా లంకకోడేరు నుంచి పేరవరం వెళ్లే మార్గం మధ్యలో ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొంది. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వేగంగా లారీని గుద్దడం వల్ల స్పృహ తప్పి పడిపోయారు.

అదే సమయంలో ఆటుగా ఎస్పీ రవిప్రకాష్ వెళ్తున్నారు. రాబోయే ఎలక్షన్ కు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్ భద్రత ప్రమాణాల వెరిఫికేషన్‌లో భాగంగా అటు వైపు వెళ్తున్నారు. ప్రమాదాన్ని గమనించిన ఎస్పీ రవిప్రకాష్ తక్షణమే స్పందించారు. కారు దిగి క్షతగాత్రులకు తన సిబ్బందితో సీపీఆర్ చేయించారు. స్వయంగా అంబులెన్స్ కి కాల్ చేసారు. అంబులెన్స్ వచ్చే వరకూ అక్కడే ఉన్నారు. క్షతగాత్రులను అంబులెన్సులో ఎక్కించి వైద్యం అందించేందుకు హాస్పిటల్‌కు తరలించారు. ఘటనా స్థలం పరిధిలోని పోలీస్ స్టేషన్ సీఐ, ఎస్ఐలకు కాల్ చేసి తక్షణమే చర్యలు తీసుకోవలసుందిగా సూచనలు

(మిగతా 2లో)

ఆధార్ కార్డులో వివరాలు మార్చి బాల్య వివాహానికి యత్నం

అబ్బాయికి 17, అమ్మాయికి 13 ఏళ్లు. అయినా పెళ్లి చేయాలని నిశ్చయించారు ఇరు కుటుంబాల పెద్దలు. అన్ని అనుకున్నట్లు జరిగితే ఆ ఇంట్లో పెళ్లి బాజాలు మోగాలి. కానీ సడెన్ గా.. పెళవని పేరంటానికి అతిథులు వచ్చినట్లు పోలీసులు ఎంట్రీ ఇచ్చారు. బాల్య వివాహం చేస్తున్నారని పోలీసులకు సమాచారం రావడంతో పెళ్లి మండపం వద్దకు వెళ్లారు. అయితే అమ్మాయి తల్లిదండ్రులు బుర్రిడీ కొట్టించాలనుకున్నారు. 19 ఏళ్ళు నిండిన అమ్మాయి మేజర్ అయినందున పెళ్లి చేస్తున్నామని మొదటి చెప్పారు. పోలీసులకు ఆధార్ కార్డు ప్రూఫ్ కూడా చూపించారు. ఇక్కడే అసలు విషయం ఉంది. సరిగ్గా నెల రోజుల క్రితమే ఆధార్ కార్డు అప్డేట్ చేస్తున్న సందర్భంలో అమ్మాయి వయసు 13 ఏళ్లు ఉంటే.. 19 సంవత్సరాలుగా మార్చారు తల్లిదండ్రులు. అనంతపురం రూరల్ బుక్కరాయసముద్రం పోలీస్ స్టేషన్ పరిధిలో బాల్యవివాహాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఇద్దరు మైనర్లకు పెళ్లి చేసుకున్న రెండు కుటుంబాల వారికి పోలీసులు, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రతినిధులు కౌన్సిలింగ్ చేశారు. ఎవరైనా పెళ్లికి అడ్డు చెప్పకుండా ఉండేందుకు పకడ్బందీగానే మైనర్ బాలిక తల్లిదండ్రులు ఏర్పాట్లు చేసినట్లు పోలీసులు గుర్తించారు.

ఆధార్ కార్డులో వయసు మార్పుడం, ఎవరైనా అడిగితే తనకు 19 ఏళ్ళని అమ్మాయితో చెప్పించడం లాంటివి ముందే ప్లాన్ చేసుకున్నారు. అయినా పోలీసుల ఎంట్రీతో మొత్తానికి బాల్య వివాహం క్యాన్సిల్ అయింది. ఇరు కుటుంబాలను పోలీస్ స్టేషన్ పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడంతో మైనర్ల పెళ్లి ఆగిపోయింది. కాగా తెలుగు రాష్ట్రాల్లో బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో అనంతపురం జిల్లా ఒకటి. అధికారులు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ఇక్కడి జనాల్లో మార్పు రావడం లేదు.

పురందేశ్వరిపై విజయసాయిరెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా: సోమిరెడ్డి

అమరావతి: వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డిపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి సోమిరెడ్డి తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. ఏం అర్థత ఉందని సాయి రెడ్డి పురందేశ్వరిపై వ్యాఖ్యలు చేస్తున్నారని, విజయసాయి రెడ్డి ఒక నటోరియస్ క్రిమినల్ అంటూ సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

"విజయసాయిరెడ్డి ఎందుకు పురందేశ్వరిపై రెచ్చిపోతున్నారు. పురందేశ్వరి ఎన్టీఆర్ కుమార్తె. కేంద్ర మంత్రిగా పురందేశ్వరి 9 ఏళ్ళు పనిచేశారు. విజయసాయిరెడ్డి 2ఏగా మాత్రమే ప్రజలకు తెలుసు. సాయిరెడ్డికి సంస్కారం లేదు. ఆడిటర్ గా జగన్ కి పిచ్చి సలహాలు ఇచ్చి క్విడ్ ప్రోకో నేర్పించి జగన్ ను జైలుకు పంపారు. తమ జైలుకు పోయారు. పురందేశ్వరి బయటపెట్టిన అవినీతిపై దమ్ముంటే సమాధానం చెప్పాలి." అని సోమిరెడ్డి దీమాండ్ చేశారు.

దేశ సైనికుడిపై పోలీసుల పైశాచికం

యలమంచిలి, (విశాఖ సమాచారం): ఫోన్ లో దిశ యాప్ ఎక్కించే కథనం (ప్రకారం... అనకాపల్లి బాధితుడు అలీముల్లా విషయమై జరిగిన గొడవలో ఓ సైనికుడిపై పోలీసులు దాడి చేశారు. ఈ ఉదంతం అనక -పల్లి జిల్లా పరవాడ మండలం నంతబయలు వద్ద చోటుచేసు కుంది. బాధితుడు, స్థానికుల జిల్లా ఎలమంచిలి మండలం రేగుపాలెనికి చెందిన నయ్యుద్ అలీముల్లా జమ్మూకశ్మీర్ బారాముల్లాలో 52వ రాష్ట్రీయ రైఫిల్ క్యాంపులో సైనికుడు. సెలవుపై ఈ నెల 2న ఇంటికి వచ్చారు. ఆయన మంగళవారం పరవాడ నంతబయలు వద్ద బస్సుకోసం నిరీక్షిస్తుండగా అప్పటికే అక్కడున్న వారి ఫోన్లలో కానిస్టే బుళ్లు ఎం. ముత్యాల నాయుడు, కోఫారాణి... దిశ యాప్ను డౌన్లోడ్ చేయిస్తున్నారు. నయ్యుద్ అలీముల్లా ఫోన్లనూ డౌన్లోడ్ చేయించారు.. ఈ క్రమంలో వచ్చిన ఓటీపీని ఓ కానిస్టేబుల్ రానుకున్నారు. 'ఓటీపీతో సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉంది. మీ బ్యాళ్లీల పేర్లు లేవు. నాకు అనుమానం కలుగుతోంది. గుర్తింపు కార్డులు చూపించండి' అని అలీముల్లా పోలీసుల్ని కోరారు. వేనుకున్న పోలీస్ డ్రెస్ కనిపించడం లేదా.. స్టేషన్ కొస్తే గుర్తింపు కార్డుల్ని చూపిస్తా' అని కానిస్టే బుళ్లు పరుషంగా మాట్లాడుతూ... అలీముల్లా కాలర్ పట్టుకుని లాగేయడంతో ఆయన కింద పడిపోయారు. తర్వాత ఓ కానిస్టేబుల్ బూటుకాలితో తన్నారు. మహిళా కానిస్టేబుల్... అలీముల్లా దవడపై కొట్టారు. గుర్తింపుకార్డు అడిగినంత మాత్రాన దాడి చేస్తారా అని పోలీసులను స్థానికులు ప్రశ్నించారు. పురుషులకు దిశ యాప్ ఎందుకని నిలదీశారు. అంతలో మరో ఇద్దరు పోలీసులు అక్కడికి చేరుకున్నారు. నలుగురూ కలసి అలీ ముల్లాను స్టేషన్కు తీసుకెళ్లేందుకు బలవంతంగా ఆటో ఎక్కించబోయారు. బాధితుడు ప్రతిఘటించారు. చివరికి పోలీసులు అతని ఐడీకార్డును తీసుకుని వెళ్లిపోయారు. అనకాపల్లి ఎస్పీ మురళికృష్ణను కలసి జరిగిన ఘటనను బాధితుడు వివరించారు. ఈ ఉదంతంపై ఎస్పీ విచారణకు ఆదేశించారు. ఈ ఘటనలో పాల్గొన్న నలుగురు కానిస్టేబుల్ను వీఆర్కు ఎటాచ్ చేశారు.

మెరుగైన సేవలకు శిక్షణ

పాడేరు, (విశాఖ సమాచారం): ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించటానికి వీలుగా అన్ని రంగాలలో సచివాలయ, వాలంటీర్లకు శిక్షణ ఇవ్వటానికి చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి మండల అభివృద్ధి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 22 మండలాలలో గల 352 సచివాలయాలకు చెందిన సుమారు 5,700 మంది వాలంటీర్లు, 3,200 మంది సచివాలయ సిబ్బందికి అవసరమైన శిక్షణలు ఇవ్వటానికి షెడ్యూల్ సిద్ధం చేయాలని, అదేవిధంగా శిక్షకులకు భోజన వసతి సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బందికి రెండు గ్రూపులుగా మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తారని, శిక్షణలో స్ట్రెస్ మేనేజ్మెంట్, రికార్డుల నిర్వహణ, స్పందన సమస్యల పరిష్కారం, సమయ పాలన, ఫేషియల్ హాజరు, సిబ్బంది విధులు, భాద్యతలు, ప్రజలకు అందించాల్సిన సేవలు, కెపాసిటీ బిల్డింగ్ తదితర అంశాలతో పాటు కార్యాలయ నిర్వహణ మొదలగు అంశాలలో శిక్షణ ఇస్తామన్నారు. ఎంపికిడిలు శిక్షణ స్థలం గుర్తింపు, మండలంలో ఎంతమంది సిబ్బంది, ఎన్ని రోజులు శిక్షణ అవసరం, ఎల్.ఇ.డి. ప్రొజక్టర్, ప్రొజెక్టర్ తదితర సామగ్రి ఏర్పాటు చేసుకోవాలని, ఒక నోడల్ అధికారిని నియమించాలని కలెక్టర్ సూచించారు.

APSIRDPR (AP State Institute for Rural Development & Panchayat Raj) సంచాలకులు జే. మురళి మాట్లాడుతూ, శిక్షకులకు భోజన వసతి సౌకర్యాలు కల్పిస్తే అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయిస్తామని, ఎల్ఇడి, ఇతర పరికరాలు లేకుంటే అద్దెకు తీసుకుంటే అందుకు అవసరమైనబడ్జెట్ కేటాయిస్తా మ న్నారు. అదేవిధంగా శిక్షణకు హాజ రయ్యే వారికి కొంత మేర ప్రయాణ ఖర్చులు చెల్లిస్తామని చెప్పారు. నవంబర్ 21 నుండి డిసెంబర్ 20 వరకు నెల రోజుల పాటు ఇచ్చే శిక్షణలో ఒక్కో బ్యాచ్ కు మూడు రోజుల పాటు శిక్షణ ఉంటుందని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణలో విఆర్ఓలు, విఆర్ఎల ను కూడా చేర్చాలని సంచాలకులు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతి అధికారి కొండల రావు, డీఐజనల్ అభివృద్ధి అధికారి శాంత కుమారి, అల్లూరి, అనకాపల్లి జిల్లాల హెల్త్ ఫుల్ ఆర్టనైజేషన్ జొనల్ కో-ఆర్డినేటర్ లక్ష్మయ్య, విజయనగరం, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లాల హెల్త్ ఫుల్ ఆర్టనైజేషన్ జొనల్ కో-ఆర్డినేటర్ లక్ష్మణరావు, రీజనల్ ఫెలిసిటేటర్ కే.వి ఆర్. మూర్తి, పంచాయతి రాజ్ సహాయ కమిషనర్ కృష్ణ మోహన్, ట్రైనింగ్ మేనేజర్ చంద్ర శేఖర్, మండల అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీడీకే రాజన్న దొర అధ్యర్యంలో సామాజిక సాధికార యాత్ర

ముఖ్యమంత్రివర్యులు, మన అందరి స్ఫూర్తి ప్రదాత ...మాన్యశ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నేడు పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు నియోజకవర్గం లో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పీడిక రాజన్న దొర ఆధ్వర్యంలో సామాజిక సాధికార యాత్ర లో వైయస్ఆర్సీపీ రీజనల్ కోఆర్డినేటర్ గొరవనియులు పెద్దలు వైవి సుబ్బారెడ్డి, ఆంధ్ర రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాం, రాష్ట్ర మంత్రులు ధర్మాన ప్రసాద్ రావు, పార్లమెంట్ సభ్యులు, వైఎస్ఆర్సిపి విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు గారు, వైఎస్ఆర్సిపి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు పరీక్షిత్ రాజు, ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు , ఎమ్మెల్యేలు ,ఎమ్మెల్సీలు, నియోజకవర్గ సమన్వయకర్తలు , వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీలు , జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగింది.

ఓటమి భయంతోనే చంద్రబాబు పై తప్పుడు కేసులు: దేవినేని ఉమా

ఏపీ ముఖ్యమంత్రి జగన్ కు ఓటమి భయం పట్టుకుందని టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమా ఎద్దేవా చేశారు. ఓటమి భయంతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ఎన్నికలు అయ్యేంత వరకు చంద్రబాబు ను జైల్లోనే ఉంచాలని ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఫ్యాక్షన్ వాతావరణంలో పెరిగిన జగన్ అందతో వైసీపీ శ్రేణులు పేట్రేగి పోతున్నాయని, బహిరంగంగానే బెదిరింపులకు దిగుతున్నాయని అన్నారు. టీడీపీ కార్యకర్తలపై 60 వేల అక్రమ కేసులు పెట్టారని తెలిపారు. మీ తప్పుడు కేసులు, అరెస్టులకు టీడీపీ నేతలు భయపడబోరని అన్నారు. మీ అరాచకాలకు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

పంచాంగం

గురువారం 09-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం

తిథి : బ. ఏకాదశి ఉ. 09.27
నక్షత్రం : ఉత్తర రా. 09.25
వర్జ్యం : లేదు

(మొదటి పేజీ తరువాయిలు)

వైజాగ్ పరిపూర్ణ ఆకర్షిత నగరం

వైజాగ్ అవార్డుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జివిఎంసి నన్ను ఆహ్వానించినందుకు ఎంతో సంతోషంగా వుందని అనందాన్ని వ్యక్తం చేసారు. అనంతరం అయన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, డిప్యూటీ మేయర్ లు, వార్డ్ సభ్యులు, జివిఎంసి అధికారులతో కలసి "స్వచ్ఛత ఇకో-వైజాగ్ అవార్డు" లోగోను, బ్రోచర్ ను మరియు స్వచ్ఛ దీపావళి డిజిటల్ సెగ్మెంటర్ కాంపెయిన్ ను ప్రారంభించి స్వచ్ఛ దీపావళి - శుభ దీపావళి ప్రతిజ్ఞను చేసారు.

అనంతరం విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ, మన విశాఖ నగరాన్ని ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాల కలిగిన పర్యావరణ నగరంగా తీర్చిదిద్దేందుకు చేపట్టిన కార్యక్రమమే ఇకో-వైజాగ్ అని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి విశాఖను పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపట్టారని, విశాఖ స్వచ్ఛతకు, కాలుష్య నియంత్రణకు, పర్యావరణ పరిరక్షణకు జివిఎంసి అనేక చర్యలు చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు. అందులో భాగంగా జివిఎంసి పరిధిలో వున్న వార్డ్ ల అభివృద్ధి కొరకు వార్డ్ స్థాయిలో ఆరోగ్యవంతమైన పోటీతత్వాన్ని పెంపొందించి స్వచ్ఛ వార్డులుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ అవార్డు లు థర్డ్ పార్టీ ఏజెన్సిస్ ద్వారా సర్వే నిర్వహించిన అనంతరం మొదటి రాంక్ సాదించిన వార్డ్ కు రూ.20 లక్షలు, రెండవ రాంక్ సాదించిన వార్డ్ కు రూ.10 లక్షలు, మూడవ రాంక్ సాదించిన వార్డ్ కు రూ.5 లక్షలు నగదు ప్రైజ్ ను అందిస్తూ, ఆ నగదు ప్రైజ్ లను ఆయా వార్డ్ ల అభివృద్ధి కి వినియోగించడం జరుగుతుందన్నారు. అలాగే మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ వారి మార్గదర్శకాల ప్రకారం రానున్న దీపావళిని కాలుష్య రహితంగా, ప్లాస్టిక్ రహితంగా, పర్యావరణ హితమైన వస్తువులతో హరిత దీపావళిని "స్వచ్ఛ దీపావళి - శుభ దీపావళి" గా నగర ప్రజలందరూ జరుపుకోవాలని, ఏర్పాటు చేసిన స్వచ్ఛ దీపావళి సెల్ఫి బూత్ లో ఫోటో తీసుకొని కోడ్ ను స్కాన్ చేసి సోషల్ మీడియా లో పోస్ట్ చేసి విశాఖ నగర అభివృద్ధి కి సహకరించవలసిందిగా మేయర్ తెలిపారు.

అనంతరం డిప్యూటీ మేయర్ జయ్యాని శ్రీధర్ మాట్లాడుతూ ఎంతో ఆకర్షనీయమైన విశాఖ నగరాన్ని మరింత సుందర నగరంగా, స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు జివిఎంసి వార్డుల స్థాయిలో స్వచ్ఛతను మరింత పెంపొందించేందుకు స్వచ్ఛత ఇకో-వైజాగ్ అవార్డులను (సేవా అవార్డులు) కార్యక్రమాన్ని ప్రారంభించినారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లు పెద్దింటి ఉషశ్రి, రెయ్యి వెంకట రమణ, బిపిన్ కుమార్ జైన్, బీశెట్టి వసంత, అదనపు కమిషనర్ లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.వినయ్చంద్ రావు, ఎస్.ఎస్.వర్మ, సెక్రటరీ నల్లనయ్య, జోనల్ కమిషనర్ లు శివ ప్రసాద్, సించాలం, రాము, మల్లయ్య నాయుడు, సూపరింటెండింగ్ ఇంజనీర్ వైశ్రీక్షీరాపు, సి.ఎం.ఒ.హెచ్. డాక్టర్ ఇ.ఎన్.ఎ.నరేష్ కుమార్, ఎ.ఎం.ఒ.హెచ్. సి.హెచ్.నత్యనారాయణ, బయాలజిస్ట్ సాంబ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ఓట్ల గల్లంతిపై అధికార, విపక్షాల పోటాపోటీ ఫిర్యాదులు

ఉరవకొండ,పర్యాట నియోజకవర్గంలో ఓట్ల నమోదు,తొలగింపులో అక్రమాలు జరిగాయంటూ పలువురు అధికారులపై కూడా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంది. దీంతో పాటు గత నెల 21 వరకూ ఇంటింటి ఓటర్ సర్వే కూడా నిర్వహించింది. ప్రతి ఇంటికి వెళ్లిన బూత్ లెవల్ అఫీసర్లు అయా ఇళ్లలోని ఓటర్లను వెరిఫై చేసారు. ఎవరైనా ఓట్లు తొలగించినట్లయితే నమోదు చేసేలా కూడా అవకాశం కల్పించారు. ఇలా డోర్ టు డోర్ వెరిఫై చేసిన తర్వాత ఇటీవల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను విడుదల చేసారు సీఈవో ముకేష్ కుమార్ మీనా. గత నెల 27న విడుదల చేసిన డ్రాఫ్ట్ జాబితాపై తాజాగా మళ్లీ తీవ్ర వివాదం మొదలైంది. టీడీపీ-వైసీపీ మధ్య ఆరోపణలు, మాటల యుద్ధం మొదలైంది. దీంతో ఓట్ల పంచాయతీ ఇప్పుడే తెగేలా కనబడటం లేదు.

ఓట్ల గల్లంతుపై పోటాపోటీ ఫిర్యాదులు

రాష్ట్రంలో నకిలీ ఓట్ల పంచాయతీ కొంతకాలంగా రాజకీయంగా వేడి రగిల్చింది. వచ్చే ఎన్నికల్లో లక్షల ఓట్లు తొలగించేస్తున్నారంటూ పార్టీల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. గత నెలలో డోర్ టు డోర్ వెరిఫికేషన్ పూర్తయిన తర్వాత అక్టోబర్ 27వ తేదీన ముసాయిదా ఓటర్ జాబితా విడుదల చేసింది ఎన్నికల కమిషన్. ఈ జాబితాపై టీడీపీ-వైసీపీల మధ్య రచ్చ మొదలైంది. జిల్లాల వారీగా ఓటర్ జాబితాలను తనకీలు చేసుకున్న అయా పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధుల బృందం తాజాగా మరోసారి సీఈవో మీనాను కలిసిన ఓట్ల గల్లంతుపై ఫిర్యాదు చేసింది. అటు వైసీపీ నేతలు కూడా పలు జిల్లాల్లో ఎన్నికల అధికారులను కలిసి ఫిర్యాదులు చేస్తున్నారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా ద్వారా ఓటర్లను వారి ఇళ్లకు సమీపంలోని పొలింగ్ స్టేషన్లను మార్చడం, భార్యాభర్తలకు ఒకే పొలింగ్ స్టేషన్ లో ఓటు వేసే అవకాశం కల్పించడం వంటి మార్పులు చేస్తామని ఈసీ ప్రకటించింది.

తాజాగా ఈసీ డ్రాఫ్ట్ లిస్ట్ పై అనేక ఆరోపణలు గుప్పిస్తుంది తెలుగుదేశం పార్టీ. డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ నిండా అవకతవకలే అంటున్నారు ఆ పార్టీ నేతలు. అనేక నియోజకవర్గాల్లో పొలింగ్ బూత్ ల వారీగా ఓటర్ వివరాలు చేరుకున్నారు. ఒక్కో బూత్ కు ఇన్ని ఓట్లు తొలగించాలనే లక్ష్యంతో వాలంటీర్లు, అధికారులు పనిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మాజీ మంత్రి అనిల్ తో పాటు పలువురు వైసీపీ నేతలకు రెండు మూడు చోట్ల ఓట్లు ఉన్నాయని చెబుతున్నారు. టీడీపీకి పోయిన ఓట్లు.. న్యూట్రల్ ఓట్లు తొలగించడానికి తాడేపల్లి ప్యాలెస్ లో ఒక పెద్ద బృందమే పనిచేస్తోందని టీడీపీ ఆరోపణ చేస్తోంది. కొన్నిచోట్ల కలెక్టర్లే వైసీపీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని అంటున్నారు.

డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రకారం రాష్ట్రంలో 4కోట్ల పైచిలుకు ఓట్లుంటే.. వాటిలో 15 లక్షల ఓట్లు యాడ్ చేస్తే.. 13 లక్షలు తొలగించడం సరికాదంటున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో ఓ చెట్టుకు కూడా ఓటు హక్కు ఇచ్చారని టీడీపీ నేతలు ఆధారాలు చూపించారు. అటు వైసిపార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం టీడీపీ ఆరోపణలను తిప్పికొడుతుంది. అసలు టీడీపీ నాయకులే గత ఎన్నికల్లో లక్షలాది దొంగ ఓట్లు సృష్టించారని చెప్పుకొస్తున్నారు ఆ పార్టీ నేతలు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి భారీగా ఓట్లను మార్చేసారని ఆరోపిస్తున్నారు. విజయవాడలో ట కార్పొరేటర్ కు రెండు చోట్ల ఓటు హక్కు ఉండటంపైనా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసారు. అటు టీడీపి,ఇటు వైసీపీ కూడా ఆధారాలతో సహా ఓట్ల తొలగింపుపై ఫిర్యాదులు చేస్తుండటం తీవ్ర చర్చగా మారింది.

ఎన్నికల వేళ ఓట్ల గల్లంతులో అన్ని పార్టీల్లో అందోళన

ఎన్నికలకు మరో ఐదు నెలలు మాత్రమే గడువు ఉన్న సమయంలో ఓట్ల తొలగింపు పై రోజుకో ఫిర్యాదు రావడం అటు ఈసీతో పాటు ఇటు పార్టీల్లో కూడా అందోళన మొదలైంది. రెండు ప్రధాన పార్టీలు తమ సానుభూతిపరుల ఓట్లు తొలగించేస్తున్నారంటూ అందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫారం -7 ద్వారా ఓట్లను భారీగా తొలగించేయడం పట్ల చాలా నియోజకవర్గాల్లో ఇలాంటి పరిస్థితి మొదలైంది. వచ్చే జనవరి 5 వ తేదీన తుది ఓటర్ జాబితాను విడుదల చేయనుంది ఈసీ. డిసెంబర్ 9 వ తేదీ వరకూ కొత్తగా ఓటు నమోదుకు అవకాశం కల్పించింది. దీంతో అప్పటిలోగా ఓట్లు కోల్పోయిన వారి చేత కొత్తగా ఓటు నమోదు చేయించేలా పార్టీలు ముందుకెళ్తాయి. మరోవైపు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు కూడా సిద్ధమవుతుంది టీడీపీ. దీంతో నకిలీ ఓట్ల అంశం కొత్త తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు.

సీఎం జగన్, సీబీఐకు తెలంగాణ హైకోర్టు నోటీసులు..!

కేటాయించాలని రిజిస్ట్రికి హైకోర్టు ఆదేశించింది.

సీబీఐ కోర్టులో జగన్ కేసుల విచారణ వేగంగా పూర్తయ్యేలా ఆదేశించాలని కోర్టును జోగయ్య వినతి చేశారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోపే కేసులు తేల్చేలా ఆదేశివ్వాలని ఈ పిటిషన్ ద్వారా హైకోర్టును హరిరామ జోగయ్య కోరారు. విచారణకు స్వీకరించిన న్యాయస్థానం ప్రతివాదులు సీఎం జగన్, సీబీఐతో పాటుగా సీబీఐ కోర్టుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అటు టీడీపీ అధినేత చంద్రబాబు వరుస కేసుల వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్నాయి. స్కిల్ స్కాంలో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పైన వాదనలు పూర్తి కావటంతో..రేపు (గురువారం) సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చే అవకాశం ఉంది. ఇటు హైకోర్టులోనూ చంద్రబాబు బెయిల్ పిటిషన్ పెండింగ్ లో ఉన్నాయి. ఈ సమయంలో ఇటు సీఎం జగన్ పైన హరిరామ జోగయ్య దాఖలు చేసిన పిల్ లో విచారణ..తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇవ్వటంతో ఆసక్తి కొనసాగుతోంది.

విశాఖపట్నంలో సీఐఐ,ఎస్ స్టేట్ కైరెక్టరేట్‌లకు ఏర్పాటు చేయాలి

చాలా కాలంగా సీఐఐఎస్ భవన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి 30 సెంట్ల స్థలాన్ని కేటాయించేందుకు రూ.2.9 కోట్లు విడుదల చేయాలని ఎంపీ జీవీఎల్ కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శిని కోరారు.

అన్ని అభ్యర్థనలపై కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి చాలా సానుకూలంగా స్పందించారని, వెంటనే అన్ని ప్రతిపాదనలను అనుకూలంగా పరిశీలించాలని ముంబయ్ శాఖ అధికారులను ఆదేశించడంపై సమావేశం అనంతరం ఎంపీ జీవీఎల్ సంతృప్తి వ్యక్తం చేశారు.

చంద్రబాబు క్వాష్ పిటిషన్లో సుప్రీం తీర్పుపై సస్పెన్స్

తర్వాత హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో విడుదల అయ్యారు. ఈ కేసులో రేపు సుప్రీంకోర్టు క్వాష్ పిటిషన్ ను ఆమోదిస్తే ఈ కేసుతో పాటు మిగతా కేసుల్లోనూ చంద్రబాబుకు ఊరట లభించడం ఖాయం.

లారీని ఢీ కొన్న బైక్

చేశారు.

కృతగాత్రుల వివరాలు తెలుసుకుని వారి బంధువులకు సమాచారం అందించామని ఎస్సై రవి ప్రకాష్ తెలిపారు. విధినిర్వహణలో జిల్లా వాసుల సంక్షేమంలో పాటు సమయానుకూలంగా ఎస్సై రవిప్రకాష్ మానవతాదాన్ని చాటుతున్నారు. ఎస్సై గారి మానవత దృష్టికము, నిరాదంబరత పై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

విశాఖ సమాచారం

గురువారం 09-11-2023

ఎల్లెడలా అశాంతి

రోష్ణ ప్రమాదాలు, రైలు ప్రమాదాలు, హత్యలు, దౌర్జన్యాలు, అరెస్టులు, భూకబ్జాలు, తీవ్రవాదం, కరువు, మౌలిక సమస్యలు, అనారోగ్యం, ఆర్థికలేమి సమాజాన్ని శాంతిలేకుండా చేస్తున్నాయి. ఎందుకు జరుగుతున్నాయో తెలియదం లేదు గాని స్పష్టమైన మానవ తప్పిదంగా గుర్తించబడిన రెండు రైలు ప్రమాదాలు ఎందరో ప్రయాణీకులను అనేక రకాలుగా కష్టనష్టాలకు గురిచేశాయి. రైల్వేకు కూడా భారీగానే నష్టం సంభవించడంతోబాటు ప్రతిష్టకు కూడా భంగంకలిగింది. సాధారణంగా రైళ్లను నడిపించే విషయంలో రైల్వే సిబ్బంది ఎంతో జాగ్రత్తగా ప్రవర్తిస్తారు. స్వాతంత్ర్య పూర్వపు కాలం నుండి పనిచేస్తున్న రైల్వేలు, తపాలా శాఖ జాగ్రత్తకు మారుపేరుగాను ఆలస్యానికి ప్రత్యేకతగాను చాలాకాలం చెప్పుకోబడ్డాయి. ఈ రెండు ప్రభుత్వ విభాగాలు ప్రస్తుతం ఎంతగానో ఆధునీకరించబడినప్పటికీ ఆధునికత వల్ల కాకుండా మానవ తప్పిదాల కారణంగా సమస్యలు ఏర్పడుతున్నాయి.

వివిధ ప్రభుత్వ విభాగాలలో అధికారుల మరియు ఉద్యోగుల అసమర్థత, అలసత్వం కారణంగా ఎంతోమంది కష్టనష్టాలకు గురి అవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తాము ప్రజాసేవకులం అనే విషయం మరచి ప్రజలపై జులం ప్రదర్శిస్తున్నారు. విపరీతమైన అహంభావాన్ని పెంచుకొని ప్రజలు తమకు వినయవిధేయతలు చూపించాలనే భావానికి ఎదిగారు. ప్రభుత్వ ఉద్యోగం ఎంత పెద్దదైతే వారు అంతపెద్ద సేవకులు అనేభావం వారిలో కానరావడం లేదు. ప్రజలను యజమానులుగా వారు గుర్తించడం లేదు. అయితే ఇది ప్రజలు చేసుకున్న నిర్లక్ష్య ఫలితమే ప్రజలలో తాము ప్రభుత్వానికి యజమానులం అనేభావం కలగడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులంతా తమకు సేవచేయవలసిన వారనే విషయం వారికి అర్థంకావడం లేదు. ఒకవేళ అర్థం అయి తగువిధంగా ప్రవర్తిస్తుంటే వారిపై జులుం ప్రదర్శిస్తున్నారు. మంగళవారం నాడు పరవాడలో జరిగిన పోలీసులు-సైనికుడు నడుమ జరిగిన సంఘటన దీనికి ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

బస్సు ప్రమాదాల విషయం ఇంకా హృదయ విదారకంగా ఉంది. అసంకల్పితంగా బస్సు ప్రమాదాలు జరిగిపోతున్నాయి. కేవలం డ్రైవరును సస్పెండ్ చేయడం, విచారణ జరపడం మామూలే గాని ప్రమాదాలు జరగకుండా నివారించే ప్రత్యేక కార్యక్రమాలు మాత్రం జరగడం లేదు. విజిలెన్స్ వారోత్సవాలలను, భద్రతావారోత్సవాలలను ఆర్టీసీ అధికారులు, ఉద్యోగుల పాత్ర అంతంత మాత్రంగానే ఉంటోంది. ఆర్టీసీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వస్తు రవాణా సేవలు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల ద్వారాను, కళాశీల ద్వారాను జరుగుతున్నాయి. ఇక్కడ బాధ్యత కోసం ఒక అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజరును ప్రతీ పెద్ద బస్టాండ్‌లోను నియమించారు గాని వస్తువుల భద్రతకు సంబంధించి బాధ్యత ఎవరికి ఇవ్వబడలేదు.

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టుకు ముందు, తరువాత జరిగిన అరెస్టులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వాట్సాప్ ద్వారా ఏదైనా సందేశాన్ని అమాయకంగా మరొకరికి పంపించినట్లయితే అర్థరాత్రి వారింటికి పోలీసులు వస్తారని, స్టేషనకు తీసుకువెళ్తారని అక్కడ ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని ప్రజలు క్షణక్షణం భయపడుతున్నారు. అలాగే వివిధ పార్టీల తరపున ప్రదర్శనలలో పాల్గొంటున్నవారు కూడా ఏక్షణం పోలీసులు వచ్చి అరెస్టు చేస్తారో అనే భయంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. పాలకుల అడేశాలు పాటిస్తూ ప్రజలపై వివిధ రకాలుగా కేసులు నమోదు చేస్తున్న పోలీసులు కూడా వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ మారిపోతే తమకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవుతాయో అని భయాందోళనలకు గురి అవుతున్నారు. కరవమంటే కప్పకు కోపం- విడవమంటే పాముకు కోపం అన్న చందంగా పోలీస్ అధికారుల పరిస్థితి తయారైంది.

కరోనా ప్రభావం గాని, ఇటీవలే ముగుస్తూ ఉన్న తీవ్ర వేసవి ప్రభావం గాని, ఆహార కల్తీల ప్రభావం గాని, మద్యం ప్రభావం గాని రాష్ట్రంలో చాలామందిని ఆసుపత్రుల చుట్టూ తిరిగేలా చేస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులలో తగినంత మంది వైద్యులు, ఇతర సిబ్బంది లేకపోవడం, అవసరమైన మందులు లేకపోవడం, ఉపకరణాలకు కూడా ఇబ్బంది పడడం వైద్య రంగాన్ని తీవ్రంగా ప్రభావిత చేస్తోంది. రోగుల సంఖ్య పెరుగుతోందే గాని తగ్గడం లేదని, తాము సేవలు అందించలేకపోతున్నామని వారు వాపోతున్నారు. ప్రైవేట్ వైద్య రంగం వ్యాపార ధోరణిలో బాగానే సాగిపోతుండగా అక్కడ వైద్యం చేయించుకునున్న వారి జీవితాలు అధోగతి పాలవుతున్నాయి. ప్రభుత్వం నుండి చెల్లింపులు లభించకపోవడంతో చాలా ప్రైవేటు వైద్యశాలల్లో ఆరోగ్య శ్రీ ఆదరణకు నోచుకోవడం లేదు. ఇలాంటి సమయాలలోనే ప్రజలు స్థిమితంగా ఆలోచించి తగినవిధంగా ప్రవర్తించాలి. కష్టనష్టాలలో ఒకరికి ఒకరు తోడుగా నిలిచి కష్టజీవులకు ఆత్మస్థైర్యాన్ని అందిస్తూ ఇతర రకాల సహాయం కూడా చేయాలి. మానవత్వం ప్రదర్శిస్తూ ఊరటనివ్వాలి.

బ్యాంకునే బురిడీ కొట్టించిన గోల్డ్ అప్రైజర్

వైస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో ఘరానా మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఖాతాదారులకే కుచ్చుటైన గోల్డ్ అప్రైజర్ చంద్రమోహన్ ఎస్‌బీఐ బ్యాంకునే బురిడీ కొట్టించాడు. 39 మంది ఖాతాదారులతో బంగారు ఆభరణాలను బ్యాంకులో తనఖా పెట్టించి రూ.3.17 కోట్ల రుణాలు ఇప్పించాడు. ఆవి నాణ్యతలేని బంగారం ఆభరణాలని తేలడంతో కడప ఎస్‌బీఐ రీజనల్ మేనేజర్ ప్రొద్దుటూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రొద్దుటూరు పట్టణం ఆర్ట్స్ కాలేజ్ రోడ్డుకు చెందిన చంద్రమోహన్ స్థానిక అరవేటి థియేటర్ సమీపంలోని ఎస్‌బీఐ బ్యాంకులో గోల్డ్ అప్రైజరుగా పనిచేస్తున్నాడు. ఖాతాదారులు రుణాల కోసం బ్యాంకులో తనఖా పెట్టే బంగారు ఆభరణాల నాణ్యతను అతను నిర్ధారించిన తరువాత అధికారులు రుణాలు మంజూరు చేస్తారు. ఈ క్రమంలోనే కొంతకాలం క్రితం 39 మంది ఖాతాదారులు బంగారం ఆభరణాలు తనఖా పెట్టి రూ.3.17 కోట్లు రుణం తీసుకున్నారు. ఆ ఆభరణాలను చంద్రమోహన్ స్వయంగా పరిశీలించారు. కొన్నిరోజుల తరువాత లాకర్లో ఉన్న ఆభరణాలను పరిశీంచిన బ్యాంకు అధికారులు అవి నాణ్యత లేనివని గుర్తించారు. కొన్ని ఆభరణాలకు బంగారం పూత పూసి వాటితో రుణం తీసుకున్నట్లు తేలింది. బ్యాంకు గోల్డ్ అప్రైజర్ చంద్రమోహన్‌కు తెలిసే ఈ వ్యవహారం జరిగిందని నిర్ధారించుకున్న బ్యాంకు అధికారులు ప్రొద్దుటూరు రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గోల్డ్ అప్రైజర్ చంద్రమోహన్, మరో 39 మంది ఖాతాదారులపైనా పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు చంద్రమోహన్ ప్రస్తుతం పరారీ ఉన్నాడు.

గిరిజనులకు ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తోంది

పాడేరు, (విశాఖ సమాచారమ్): పాడేరు గిరిజనులకు ఎల్లవేళలా ఎస్టీ కమిషన్ అండగా నిలుస్తుందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డా. డీ. వి. జి.శంకర రావు స్పష్టం చేసారు. రెండు రోజుల ఏజెన్సీ పర్యటనలో భాగంగా బుధవారం. పాడేరు మండలం గొందెలి పంచాయతీ లింగాపుట్టు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించి గిరిజన సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పై ఎన్ జగన్మోహన్ రెడ్డి పర్యటించిన లింగాపుట్టు గ్రామం సందర్శించడం సంతోషంగా ఉందన్నారు. గిరిజన ప్రాంతాలలో విద్య, వైద్య రంగాలను ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు. గిరిజనాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పాడేరులో మెడికల్ కళాశాలను నిర్మించడం వలన మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. ఏ సమస్య వచ్చినా ఎస్టీ కమిషన్ను సంప్రదించాలని సూచించారు.మహిళలు చైతన్యవంతంగా ఉంటే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. లింగాపుట్టు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గిరిజన ఆరాధ్యదైవం మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. స్థానిక జిల్లా అనుపతి (పాత)ని సందర్శించారు. అక్కడ వైద్య పరీక్షలకు వచ్చిన గర్భవతులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసారు. నెలనెలా వైద్య పరీక్షలు చేయించుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. అదే విధంగా శ్రీకృష్ణపురం బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు నిర్వహిస్తున్న హెచ్. బి. పరీక్షలను పరిశీలించారు.

ధైర్యం నుం కలిసిన జిల్లా కలెక్టర్, పి ఓ

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడి ఏ పి.ఓ వి. అభిషేక్ పి. ఎం. ఆర్.ని భవనంలో కమిషన్ చైర్మన్ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం. వెంకటలక్ష్మి, ఎస్టి కమిషన్ సభ్యులు ఎం. విశ్వేశ్వరరాజు, రామ లక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఏ. కొండలరావు, తాహశీల్దార్ త్రినాధరావు నాయుడు, తడబాకి సురేష్, విశ్వ తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్ డైరక్టర్ శిల్పి రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా సీజన్ 7

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రస్తుతి ఆరోగ్య రంగంలో విశ్వమైన పేరు మరియు KIMS కడిల్స్ క్లినిక్ డైరెక్టర్ అయిన డాక్టర్ కె శిల్పి రెడ్డి, కార్డలైఫ్ సైన్సెస్‌తో కలిసి Mrs MOM యొక్క 7వ సీజన్‌ను విజయవంతంగా ప్రదర్శించారు.

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ ఈవెంట్ నవంబర్ 5, 2023న బ్రహ్మకుమారి, మహారాణిపేట, వైజాగ్‌లో జరిగింది మరియు తల్లిదండ్రుల కోసం వారి ప్రయాణంలో ఎదురుచూస్తున్న జంటలకు సాధికారత మరియు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. Mrs MOM ఇప్పటికే హైదరాబాద్‌లో ఆరు విజయవంతమైన సీజన్‌లను పూర్తి చేసింది మరియు ఇప్పుడు వైజాగ్‌కు తన పరిధిని విస్తరిస్తోంది.

Mrs MOM 2023 గర్భిణీ జంటల ప్రత్యేక అవసరాలు మరియు అంచోళనలను పరిష్కరించడానికి రూపొందించబడింది, వారికి అమూల్యమైన సమాచారం, వనరులు మరియు మద్దతును అందిస్తుంది. వారి జీవితంలోని ఈ ముఖ్యమైన దశలో తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి మరియు సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకోవాలనే ఆసక్తి ఉన్న తల్లిదండ్రులందరికీ ఇది తెరవబడింది.

ప్రస్తుతి రంగంలో ప్రఖ్యాత నిపుణులు మరియు అనుభవజ్ఞులైన నిపుణుల శ్రేణితో, హాజరైన వారికి గర్భం, శిశుజననం మరియు నవజాత సంరక్షణ, అలాగే యోగా మరియు ఇతర సంబంధిత ప్రాంతాలకు సంబంధించిన విస్తృత శ్రేణి అంశాలను కవర్ చేసే సమగ్ర కార్యక్రమానికి చికిత్స అందించారు.దాదాపు 70 మంది జంటలు ఈ తెలివైన ఈవెంట్‌లో పాల్గొన్నారు.

8వ వార్డులో "భవిష్యత్ గ్యారంటీ బాబు షూరిటీ"

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): టిడిపి పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారమణ(నానాజి) ఆధ్వర్యంలో "భవిష్యత్ గ్యారంటీ బాబు షూరిటీ" కార్యక్రమాన్ని బుధవారం నాడు యలమంచిలి మున్సిపాలిటి 8వ వార్డ కాశివని పీధి, గొల్లలపేటలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించనట్లు ఆయన తెలిపారు.టిడిపి అధికారంలోకి రాస్తే ప్రతి మహిళలకు నెలకి 1500 రూపాయలు తల్లికి వందనం చదువుకునే పిల్లలకు సంవత్సరానికి 15000 రూపాయలు, ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్.ఎన్.నాగేశ్వరావు, పట్టణ రైతు అధ్యక్షులు కొటారు సాంబశివరావు, మాజీ కౌన్సిలర్ పంచాది శ్రీను, ఎన్. రమణబాబు, కోన హరికృష్ణ, వర్రీ అర్జునమూర్తి, కిల్లాడి జన్మంత్, వియ్యపు గుణశేఖర్, ఓగిపోయిన గణేష్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నగరంలో పర్యటించిన కార్మెల్ సిటీ మేయర్ జేమ్స్ బ్రైనార్డ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అమెరికా దేశం యొక్క ఇండియానా రాష్ట్రానికి చెందిన కార్మెల్ సిటీ , విశాఖ నగరం సిస్టర్ సిటీస్ అయిన నేపథ్యంలో, కార్మెల్ సిటీ మేయర్ జేమ్స్ బ్రైనార్డ్ జివిఎంసి ఆధ్వర్యంలో అధికారికంగా విశాఖ నగర పర్యటనకు బుధవారం విచ్చేశారు. బుధవారం ఆయన జివిఎంసి అదనపు కమీషనర్లు ఎస్.ఎస్.వర్మ, డాక్టర్ వి. న్యాయిశారావు తో కలిసి నగర పర్యటనలో భాగంగా మొట్ట మొదటిగా వైజాగ్ పటం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వారు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ముందుగా వైజాగ్ పటం చాంబర్ ఆఫ్ కామర్స్ యొక్క చరిత్రను పిపిటి ద్వారా ప్రెసిడెంట్ ఎం.సుదర్శన్ స్వామి కార్మెల్ సిటీ మేయర్ కు వివరించారు. అనంతరం మేయర్ జేమ్స్ బ్రైనార్డ్ మాట్లాడుతూ, ఒక లక్ష జనాభా కలిగిన కార్మెల్ సిటీ లో 10% భారతీయులే నివసిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. వారి నగరంలో వ్యాపారాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యతనిస్తూ నగర ప్రజలు ఆరోగ్యకరమైన జీవనాన్ని గడుపుతున్నారన్నారు. ప్రజలకు

కావలసిన షాపింగ్ మాల్స్, వినోదాత్మకమైన కార్యక్రమాలు, అమ్యూజ్మెంట్స్, ఇతర సదుపాయాలు ఒకే ఆవరణలో ఏర్పరచడం వలన ప్రజలందరూ నడకమార్గం, సైకిల్ మార్గాన్ని ఎక్కువగా ఉపయోగించడం వలన, ప్రజలు ట్రాఫిక్ రూల్స్ ను పాటించడం వలన, సిగ్నల్ ఫ్రీ జంక్షన్ ఉండటం వలన ఆ నగరంలో సంవత్సరానికి కేవలం పదిమంది మాత్రమే డెత్ లు నమోదు అవుతున్నాయి అన్నారు. అమెరికాలో ఇతర నగరాల కంటే అతి తక్కువ డెత్ రేటు కార్మెల్ సిటీలోనే ఉందన్నారు.

ప్రతి సంవత్సరం కార్మెల్ సిటీ కి వచ్చిన మొత్తం ఆదాయంలో 2 శాతం కల్చరల్ మరియు ఆర్ట్స్ కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నామన్నారు.

అనంతరం కైలాసగిరి నుండి నగరంలో గల వ్యూ పాయింట్లను , తెలుగు మ్యూజియం చరిత్రను సౌండ్ అండ్ లైట్ ప్రదర్శన ద్వారా వి ఏం ఆర్ డి ఏ జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర మేయర్ కు చూపించగా, మేయర్ తన కెమెరాలో పలు వ్యూ పాయింట్లను, చిత్రాలను బంధించారు. అనంతరం ఎంపీ కాంప్లెక్స్ లో గల స్పోర్ట్ అరీనాను , కుర్చుర సబ్ మైనర్ మ్యూజియం ను సందర్శించిన అనంతరం కైలాసగిరి, అరీనా, కుర్చుర మ్యూజియం, నగర రోడ్లు, గ్రీనరీ ఎంతో అద్భుతంగా, అందంగా ఉన్నాయని మేయరు వర్ణిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు ఎస్.ఎస్ .వర్మ, డా. న్యాసి రావు, ఏం ఆర్ డి ఏ జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర, కార్యనిర్వాహక ఇంజనీర్ బలరామరాజు, యు .ఎస్.డీ.పి కోఆర్డినేటర్ ఎన్. యస్.రాజమణి, ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం విజయవంతం చేయండి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో ప్రజలందరూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనే కావాలని కోరుకుంటున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు బుధవారం స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన ఏర్పాటుచేసిన మాట్లాడారు. జగన్ పాలనలోనే ఏపీ సర్వతోముఖ అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. చంద్రబాబు పాలనలో ఏపీ వ్యవసాయ రంగ వృద్ధిలో 27వ స్థానంలో ఉందన్నారు. ఇది దేశంలోనే చివరి స్థానం అని తెలిపారు. కాగా నేడు జగనన్న ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ 8.2 శాతం వృద్ధిరేటుతో దేశంలో ఆరో స్థానంలో ఉందని పేర్కొన్నారు. ఇది ఒక ఆర్థిక విప్లవం అని జగనన్న పాలనలో ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధిలో దూసుకుపోతోంది అనడానికి ఇంతకంటే నిదర్శనం ఇంకేం కావాలి అన్నారు. ఇక పరిశ్రమల విషయానికొస్తే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకారం 2019 లో అంటే చంద్రబాబు హయాంలో పరిశ్రమల వృద్ధిరేటులో ఆంధ్రప్రదేశ్ దేశంలో 29వ ఏ స్థానంలో ఉందన్నారు. కాగా నేడు (2021-22), జగనన్న ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలో మూడో స్థానంలో ఉందని వెల్లడించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ వరుసగా రెండు సంవత్సరాలు నెంబర్ వన్ స్థానంలో 1. నిలిచిందన్నారు. కాగా టిడిపి ప్రభుత్వ హయాంలో 2014-19 వరకూ రాష్ట్రవ్యాప్తంగా 37,966 కొత్త ఎంఎస్ ఎంఈ లు మాత్రమే రీ స్థాపించబడ్డాయని తెలిపారు. కాగా జగనన్న ప్రభుత్వంలో గత ఏ నాలుగేళ్లలో ఆ సంఖ్య ఆరు రెట్లు పెరిగి 2.5 లక్షలకు పెరిగిందని

అన్నారు. ఇప్పుడు ఏపీలో ఉన్న ఈ ఎం. ఎస్. ఎం. ఇ లు 16.57 లక్షల మందికి ఉపాధి కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ పాఠశాలల

రూపురేఖలే పూర్తిగా మారిపోయాయి అన్నారు. సుమారు రూ. 11,700 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. ఇప్పటివరకు ఈ నాలుగేళ్లలో 38,059 పాఠశాలలను పునరుద్ధరణ చేసిందని తెలిపారు. కాగా అందరికీ నాణ్యమైన ఆరోగ్యం వైసిపి ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా గడిచిన నాలుగేళ్లలో వైసిపి ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలు కల్పించిందని తెలిపారు. ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ 10,300 పైగా వైయస్సార్ విలేజ్ క్లినిక్ లు, 1,126 పీహెచ్సీలు, 524 అర్బన్ క్లినిక్ లు ఏర్పాటు చేసిందన్నారు. పేదల ఆరోగ్య ప్రయోజనాలే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తూ దేశంలోనే ఏపీ చరిత్ర సృష్టించింది అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 6.4 కోట్ల మంది ప్రజలకు ఇంటివద్దే ఉచితంగా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించిందన్నారు. ఆలాగే మౌలిక సదుపాయాలు కల్పనలో జగనన్న ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత కల్పించిందన్నారు. స్వాతంత్ర వచ్చినప్పటి నుంచి మామరు 72 సంవత్సరాల పాటు రాష్ట్రంలో కేవలం 6 ఓడరేవులు, ఐదు ఫిషింగ్ హర్బర్లు, 11 వైద్య కళాశాలలు మాత్రమే ఉండేవన్నారు. కాగా జగనన్న ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ఈ నాలుగేళ్లలో కొత్తగా 4 ఓడరేవులు, 10 ఫిషింగ్ హార్బర్లు, 2 విమానాశ్రయాలు, 17 మెడికల్ కాలేజీలు, 3 ఐటి సెజ్ లను నిర్మిస్తోందని తెలిపారు. ఇవి కాకుండా 10,776 రైతు భరోసా కేంద్రాలు, 15,004 సచివాలయాలు, 10,000 వైయస్సార్ హెల్త్ క్లినిక్ లు ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అలాగే ఇంక్ అడుగు ముందుకేసి పేదోడి సొంతింటి కలను సాకారం చేయాలన్న లక్ష్యంలో రాష్ట్రంలోని నిరుపేదలకు 31 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన మనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. వాటిలో 22 లక్షల ఇళ్లు ఇప్పటికే నిర్మాణాని పూర్తి చేసుకున్నాయని తెలిపారు. కాగా రాష్ట్రంలో ఇంతటి అభివృద్ధి సాధ్యమైంది కాబట్టే ఏపీకి జగనే మళ్లీ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాగా ప్రజల ఆకాంక్షను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా నేటి నుంచి ఏపీకి జగనే కావాలి కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమాన్ని వైసీపీ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర ఇన్ బాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి మార్కెట్ కమిటి చైర్మన్ గొల్లపల్లి శ్రీనివాసరావు, ఎంపీపీ గొర్లె సూరిబాబు, శ్రీ సూరంబిక దేవస్థానం. చైర్మన్ కొణతాల మురళీకృష్ణ వైసీపీ జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, అనకాపల్లి మండల శాఖ అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద, మాకవరపాలెం జెడ్పిటిసి ఏ. భద్రాచలం, వైసీపీ యువజన నాయకుడు వేగి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సైకో జగన్ పాలనకు చరమగీతం పాడాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దివాలా తీసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్ బాబు ప్రజలను కోరారు. మంగళవారం స్థానిక రింగ్ రోడ్డులోనున్న సెంటకోట కన్వెన్షన్ హాల్లో జరిగిన జనసేన పార్టీ అనకాపల్లి నియోజవర్గం ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సైకో జగన్ నియంతృత్వ పాలన మిలిటరీ పరిపాలన గుర్తుకు వస్తుందన్నారు. జగన్ నియంతృత్వ పాలనలో ప్రజలు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తపరచలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రాన్ని 20 ఏళ్ల వెనక్కు తీసుకుపోయారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీలు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజలకు అమలు చేశాయని, ఆ ప్రభుత్వాలు సంపద సృష్టించి ప్రజలకు సంక్షేమం అందజేశాయన్నారు. లక్షల కోట్లు అప్పులు చేసి సంక్షేమ పథకాలను అమలు చేసి గొప్పలు చెప్పుకోలేదని అన్నారు. దస్సుల్లా భూములపై దర్యాప్తు చేయాలని చంద్రబాబు ప్రభుత్వంపై గతంలో ధ్వజమెత్తిన మంత్రి నేడు ఆ విషయంపై ఎందుకు మాట్లాడడం లేదని అన్నారు. అమర్నాథ్ ను రంగులు మార్చే ఊసరవెల్లితో పోల్చారు . భూములను కొండలను మింగేస్తున్న అనకొండ మంత్రి అమర్నాథ్ అని ఆయన విమర్శించారు. రాజకీయం లో మొండాగా వ్యవహరించాలని వ్యక్తిగత దూషణలు చేస్తే ఎవరు సహించరని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్న మంత్రికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిత్వం ఉన్న నాయకుడని వ్యక్తిగత దూషణలను ఆయన సహించరని అన్నారు. తల్లిని చెల్లిని అధికారం వచ్చిన తర్వాత పార్టీ నుండి నెట్టేసిన జగన్మోహన్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి తన తండ్రి రాజశేఖరరెడ్డి ఫోటాలు కూడా భవిష్యత్తులో లేకుండా చేసిన అశ్చర్యపోనక్కర లేదన్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీలు కలిసి పోటీ చేస్తాయని అభ్యర్థులు ఎవరైనా నరే వారి గెలుపు కోసం పార్టీ శ్రేణులు అంకితభావంతో పనిచేసి ఉమ్మడి విశాఖ జిల్లాలో అన్ని శాసనసభ స్థానాలు కైవసం చేసుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో అధికారం చేపట్టడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి పరుచూరి భాస్కరరావు మాట్లాడుతూ గతంలో ఏఆర్సి దిడిపి జిల్లా అధ్యక్షునిగా అనుభవం ఉన్న పంచకర్ల రమేష్ బాబును ఉమ్మడి విశాఖ జిల్లాలో అధ్యక్షునిగా నియమించడంతో జనసైనికుల్లో నూతన ఉత్తేజం%% కలిగిందని అన్నారు. రాజకీయంలో అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు, ఉన్నత భావాలతో రాజకీయాల్లోకి వచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో సైకో జగన్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయి అన్నారు. సంక్షేమ పేరుతో 14 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాని జగన్మోహన్ రెడ్డి దివాలా తీసే స్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. జగన్ నియంతృత్వ పోకడలను తిప్పుకొట్టేందుకు ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఓటు ద్వారా తనిన గుణపాఠం చెప్పాలని పరుచూరి కోరారు. కార్యక్రమంలో భాగంగా కొత్తగా జిల్లా అధ్యక్ష పదవిని చేపట్టిన పంచకర్ల రమేష్ బాబును జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ భాస్కరరావు గజమాలతో సత్కరించారు. అలాగే అనకాపల్లి కసింకోట మండలాల నాయకులు పంచకర్లను గజమాలతో ఘనంగా సత్కరించి మెమెంటోలు కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గంజి సత్యరావు, కొట్టి సూరిబాబు, గంటా గోవింద ,బుదిరెడ్డి చిన్న ,పావడ కామరాజు, విల్లూరి హరి, శ్రీకాకుళపు జగ్గారావు, వూడి రాజు, పల్లెల గణేష్ ,కళావతి, మంగ ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు బైపాస్ రోడ్ లోని జనసేన కార్యాలయం నుండి జనసైనికుల బైక్ ర్యాలీతో పంచకర్ల రమేష్, పర్చూరు భాస్కరరావు సభాస్థలికి చేరుకున్నారు.

బాణాసంచా విక్రయాల్లో భద్రత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవు - ఆర్డీవో

కాకినాడ, (విశాఖ సమాచారమ్): దీపావళి పండుగ నేపథ్యంలో భద్రత అంశంపై రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, కార్మిక శాఖల అధికారులతో కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్ తమ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి బాణాసంచా తయారీదారులు, విక్రయదారులు సురక్షితమైన వాతావరణంలో పండుగ జరుపుకునేందుకు అన్ని ప్రామాణిక భద్రత చర్యలను పటిష్టంగా పాటించాలని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. ముఖ్యంగా దీపావళి బాణాసంచా తయారీ కేంద్రాల్లో వృద్ధులు, మహిళలు, బాలలతో పనిచేయించ కూడదని శక్షణ పొందిన కార్మికులను మాత్రమే నియమించుకోవాలని తెలిపారు. ఎటు వంటి అగ్ని ప్రమాదాలు జరుగకుండా అన్ని జాగ్రత్తలు ఖచ్చితంగా పాటించాలని ఆదేశిస్తూ, ఇసుక, నీరు, అగ్ని మాపక పరికరాలు విధిగా అందుబాటులో ఉంచాలని సూచించారు. బాణాసంచా విక్రయాలను అనుమతించిన ప్రదేశాలలో, నిర్దేశించిన సమయంలో మాత్రమే జరుపు కోవాల్సిన ఉంటుందన్నారు.

మండల స్థాయిలో తహసీల్దార్, పోలీస్ అధికారులు విస్తృత స్థాయి తనిఖీలు చేపట్టాలని, నిబంధనలను అతిక్రమించి బాణాసంచా తయారీ, విక్రయాలకు పాల్పడే చర్యలు చేపట్టాలని ఆర్డీవో కిషోర్ ఆదేశించారు.

సమావేశంలో కాకినాడ డి.ఎస్.పి పడాల వెంకట మురళీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తయారీ, విక్రయ కేంద్రాలలో నిర్దేశించిన పరిమాణంలో మాత్రమే బాణాసంచా నిల్వలు ఉండాలని, అక్రమ తయారీకి, నిల్వలకు పాల్పడే వారిపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి చర్యలకు పాల్పడే వారి సమాచారం ఉంటే వెంటనే పోలీస్ రెవెన్యూ సిబ్బందికి తెలియ పరచాలని ఆయన ప్రజలను కోరారు.

ఈ సమావేశంలో అగ్నిమాపక అధికారి డి.వి. సుబ్బారావు, కాకినాడ డివిజన్ తహసీల్దార్లు పోలీస్ స్కూల్ ఇన్స్పెక్టర్లు, బాణాసంచా తయారీదారులు, విక్రేతలు పాల్గొన్నారు.

ప్రలోభాలకు అడ్డేలేదా ? రు. 520 కోట్లు సీజ్

ఎన్నికలంటేనే డబ్బులు వెదచల్లటం అన్నట్లుగా అయిపోయింది. ఒకప్పుడు ఎన్నికల్లో డబ్బు ప్రవాహం మాత్రమే ఉండేది. గడచిన రెండు ఎన్నికల్లో డబ్బుతో పాటు మద్యం, బంగారంతో పాటు ఇతర ప్రలోభాలు కూడా ఎక్కువైపోతున్నాయి. దీనికి తెలంగాణా ఎన్నికలే ఉదాహరణ. పాయిన నెల 9వ తేదీ నుండి మంగళవారం అంటే నవంబర్ 7వ తేదీ వరకు లెక్క తీసుకుంటే సుమారు రు. 520 కోట్లు పోలీసులు సీజ్ చేశారు. ఇందులో డబ్బు, మద్యం, బంగారం, వెండి, క్రీడా సామగ్రి, ఖరీదైన మాస్, కుక్కర్లు, బట్టలున్నాయి.

పైన దొరికినవాటికి అదనంగా మరోటి కూడా పోలీసులకు దొరికింది. అదేమిటంటే మాదక ద్రవ్యాలు కూడా పట్టుబడటమే పోలీసులను అందోళనకు గురిచేస్తోంది. పోలీసులు ఎంతగా ప్రయత్నాలు చేస్తున్నా పట్టుబడేవి పట్టుబడుతున్నాయి, ఇతర మార్గాల్లో తప్పించుకునేవి తప్పించుకుంటునే ఉన్నాయి. పార్టీల నేతలు అనేక మార్గాల్లో యధేచ్ఛగా డబ్బు, మద్యం, బంగారం, వెండి, వజ్రాలు, కుక్కర్లు తదితరాలను రవాణా చేస్తునే ఉన్నారు.

తెలంగాణాకు చుట్టుపక్కల మహారాష్ట్ర, ఏపీ, కర్నాటక, ఛత్తీస్ ఘడ్, ఒడిస్సా సరిహద్దులుండటంతో నిఘావేయటం ప్రాక్టికల్ గా సాధ్యంకావటంలేదు. తెలంగాణాలోని కొన్ని జిల్లాల్లో మావోయిస్టుల సంచారం ఎక్కువగా ఉండని ఇంటెలిజెన్స్ సమాచారం ఉంది. అందుకనే ఆ ప్రాంతాల్లో ప్రత్యేక దళాలు గాలింపు చర్యలు చేస్తున్నాయి. పీళ్ళకి తోడుగా లోకల్ పోలీసులు కూడా అడవుల్లో తిరుగుతున్నారు. ఇలాంటి జిల్లాల్లో ఎన్నికల విధుల్లో పోలీసుల సంఖ్య తక్కువగా ఉంటోంది. అన్ని పార్టీలకు ఇదే అదునుగా మారిపోయింది.

ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే పట్టుబడింది రు. 500 కోట్లంటే ఇక యధేచ్ఛగా జనాల చేతుల్లోకి వెళ్ళిపోయింది ఇంకెంత ఉందుంటుంది ? ఓటర్లను ప్రలోభాలకు గురిచేయటంలో ఈ పార్టీ ఆ పార్టీ అన్న తేడా లేదు. ఏ పార్టీ తెలివిగా వ్యవహరిస్తుందో ఆ పార్టీ అభ్యర్థులు యధేచ్ఛగా తమ టాస్గెట్లను రీచవగలుగుతున్నారు. ఇందులో అధికారపార్టీకి ఎక్కువ అవకాశాలు ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. పోలీసులు ఎన్నికల కమీషన్ పరిధిలో పనిచేస్తున్నా ఎన్నికల విధుల్లో ఉండేవారు మాత్రమే కమీషన్ పరిధిలో ఉంటారు మిగిలిన వారు ?

ఆస్ట్రేలియాలో పబ్ వద్ద ప్రమాదం.. ఐదుగురు భారతీయులు మృతి!

ఆస్ట్రేలియాలో దారుణం చోటు చేసుకుంది. విక్టోరియా రాష్ట్రంలోని ఒక పబ్ లోని బీర్ గార్డెన్ లోకి ఒక కారు దూసుకురావడంతో భారీ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రెండు కుటుంబాలకు చెందిన ఐదుగురు సభ్యులు మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడి చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి కాస్త బాగానే ఉందని అంటున్నారు. దీంతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆస్ట్రేలియాలోని విక్టోరియా రాష్ట్రంలోని ఒక పబ్ లోని బీర్ గార్డెన్ లోకి ఒక వృద్ధురు నడుపుతున్న కారు దూసుకువచ్చింది. దీంతో... ఇద్దరు పిల్లలు సహా ఐదుగురు భారతీయులు మరణించారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి అంథోనీ అల్బనీస్ విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈ ప్రమాదంలో మృతి చెందిన భారతీయుల వివరాలు ఇలా ఉన్నాయి. వివేక్ భాటియా (38), అతని కుమారుడు విహాన్ (11).. ప్రతిభా శర్మ (44), ఆమె భాగ్యస్వామి జతిన్ చుగ్ (30), ఆమె కుమార్తె అన్వి (9) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఇదే సమయంలో భాటియా భార్య రుచి (36), చిన్న కుమారుడు అబీర్ (6), 11 నెలల చిన్నారితో సహా మరో ఐదుగురు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ విషాదంపై విక్టోరియా పోలీస్ చీఫ్ కమీషనర్ షేన్ పాటస్ స్పం దించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతు... బాధితులందరూ ఈ ప్రాంతానికి సందర్శకులేనని తెలిపారు. మౌంట్ మాస్డెడ్ కు చెందిన 66 ఏళ్ల వ్యక్తి వైట్ బీ.ఎం.డబ్ల్యూ ఈ ప్రమాదానికి కారకుడని తెలిపారు. అయితే ప్రమాదం జరిగిన సమయంలో అతను మద్యం సేవించి లేదని నిర్ధారణ అయ్యిందని వెల్లడించారు.

ఇదే సమయంలో అతను కూడా తీవ్రంగా గాయపడటంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని.. ప్రాణానికేమి ప్రమాదం లేదని తెలిపారు. ఇదే సమయంలో ఈ ప్రమాదంలో పాయింట్ కుక్ కి చెందిన ప్రతిభా శర్మ, ఆమె భాగస్వామి జతిన్ చుగ్ అక్కడికక్కడే మరణించారని ఆస్ట్రేలియన్ సిక్కు సపోర్ట్ గ్రూప్ సెక్రటరీ గుర్జిత్ సింగ్ ధృవీకరించారు!

ఇక ఆమె కుమార్తె అన్వి (9)ని ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందిందని వెల్లడించారు. ఈ సందర్భంగా... కోవిడ్ సమయంలో ప్రతిభా శర్మ తమ గ్రూప్ లో వాలంటీర్ గా చేరారని, క్వారంటైన్ లో ఉన్న ప్రజలకు ఆహారం, కిరాణా సామాగ్రిని అందించడంలో సహాయపడారని సింగ్ చెప్పారు. ఇదే సమయంలో ఆమె విక్టోరియన్ పార్లమెంటు, స్థానిక కౌన్సిల్ కు కూడా పోటీ చేసిందని తెలిపారు.

మరోపక్క విరిగిన కాళ్లు, అంతర్గత గాయాలతో తీవ్రంగా ఇబ్బందిపడుతూ రాయల్ మెల్ బోర్న్ హాస్పిటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో కొలుకుంటున్న రుచి, ఆమె కొడుకు అబీర్ ను చూడటానికి వివేక్ భాటియా తల్లిదండ్రులు భారతదేశం నుంది విక్టోరియాకు వెళ్తున్నారని తెలుస్తుంది.

ఈ దారుణ ఘటనపై తన సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ప్రధాన మంత్రి అంథోనీ అల్బనీస్ ఎక్స్ లో స్పందించారు. అందులో భాగంగా... దేల్స్ ఫార్ట్ లో జరిగిన దానికి తామంతా దిగ్భ్రాంతి చెందామని, చాలా బాధపడ్డామని అన్నారు. వారి జీవితాలు చాలా క్రూరంగా ఇంత అర్థాంతరంగా ముగిసిపోవడం దారుణం అని తెలిపారు. కాగా... ఈ ఏడాది ఇప్పటి వరకు విక్టోరియన్ రోడ్లపై మరణించినవారి సంఖ్య 204కి చేరింది!

రైతు అభ్యుదయం, వ్యవసాయ రంగ పురోగతి లక్ష్యంగా సంక్షేమ కార్యక్రమాలు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): రైతు అభ్యుదయం, వ్యవసాయ రంగ పురోగతి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత తెలిపారు.

రాష్ట్రంలోని రైతులకు వైఎస్ఆర్ రైతు భరోసా కార్యక్రమం క్రింద 2023-24 సంవత్సరానికి రెండవ విడత సహాయం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగా గీత, జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా, కుడా వైర్ చర్మన్ రాగిరెడ్డి చంద్రకళాదేవి, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు లంక ప్రసాద్, జిల్లా అధికారులు, రైతు లబ్ధిదారులతో కలిసి కలెక్టరేట్ విధాన గౌతమి హాలులో తిలకించారు. కార్యక్రమంలో ముఖ్య మంత్రి ప్రసంగించి, రైతుల ఖాతాలలోకి నేరుగా సహాయాల జమకు బటన్ నొక్కిన అనంతరం జిల్లాలోని 1,80,434 మంది రైతులకు 2023-24 సంవత్సరపు రెండవ విడత సహాయంగా ఒక్కొక్కరికీ 4 వేల రూపాయల చొప్పున 74 కోట్ల 71 లక్షల సహాయ మొత్తం పంపిణీ చెక్కును ఎంపి, జిల్లా కలెక్టర్ రైతు లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎంపి వంగా గీత మాట్లాడుతూ ఏ రైతూ సాగు చేపట్టేందుకు అప్పు చేయవలసిన పరిస్థితి రానీయకూడదనే ఆశయంతో రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.13,500/- సాగు ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2019 అక్టోబర్ 15న వైఎస్ఆర్ రైతుభరోసా-పియం కిసాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతులతో పాటు అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కౌలు రైతులు, అటవీ, దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా ఈ రైతు భరోసా సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. తొలి విడతగా మే నెలలో 7500 రూపాయలు, రెండవ విడతగా అక్టోబరు నెలలో 4000 రూపాయలు, మూడవ విడతగా జనవరి నెలలో 2000 రూపాయలు చొప్పున ఆర్థిక సహాయాన్ని ఈ పథకం ద్వారా ఏటా 3 విడతల్లో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరానికి రెండవ విడత వైఎస్ఆర్ రైతు భరోసా సహాయం క్రింద జిల్లాలో 1,80,434 మంది రైతులకు 74 కోట్ల 71 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంగళవారం వారి ఖాతాలకు జమచేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి, విద్య, ఆరోగ్యం అంశాలతో పాటురైతు సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత నిస్తోందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు పంటలు నష్టపోయినపుడు ప్రభుత్వం అదే సీజనలో పరిహారం అందించి ఆదుకోవడం హర్షనీయమన్నారు. విత్తనాల నుండి విక్రయాల వరకూ రైతన్నలకు చేదోడుగా నిలుస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు దేశంలో అదర్శనీయంగా నిలుస్తున్నాయని ఎంపి పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ డా.కృతికా శుక్లా మాట్లాడుతూ ఈ విడత సహాయంతో కలిపి కాకినాడ జిల్లాలో 2019-20 నుండి 2023-24 వరకూ గడచిన ఐదు సంవత్సరాలుగా వైఎస్ఆర్ రైతు భరోసా పథకం క్రింద, మొత్తం 1,085 కోట్ల 50 లక్షల మొత్తాన్ని రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహాలు, సహాయాలను సద్వినియోగం చేసుకుని మంచి ఉత్పాదనలు సాధించాలని జిల్లా రైతుల ను కోరారు. జిల్లాలో సీటి ఎద్దడి ఎదుర్కొంటున్న పంటలను కాపాడేం దుకు అన్ని చర్యలు చేపడుతున్నామని, పటిష్ట నీటి సరఫరా కార్యాచరణతో రబీలో పూర్తి ఆయకట్టుకు నీరు అందించేందుకు ప్రతిపాదిస్తున్నామని తెలిపారు.

జిల్లా వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు లంక ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడచిన జదేళ్లుగా క్రమం తప్పకుండా వైఎస్ఆర్ రైతు భరోసా సహాయాన్ని రైతులకు అందిస్తున్నారని, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ రైతు బాంధవుడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జేడి ఎస్.విజయ కుమార్, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, వ్యవ ఎసాయ సలహా మండళ్ల సభ్యులు, లబ్ధిదారు రైతులు పాల్గొన్నారు.

గ్రంథాలయ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం కు అనుబంధంగా విజయవాడ శ్రీ సర్వోత్తమ భవనంలో నడుస్తున్న పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి గుర్తింపుతో డిసెంబరు మొదటి వారం నుండి ప్రారంభమయ్యే గ్రంథాలయశాస్త్ర సర్టిఫికేట్ కోర్సు శిక్షణ తరగతులలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాతూరి నాగభూషణం గ్రంథాలయ శిక్షణాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ రావిశారద ఒక ప్రకటనలో తెలియజేశారు. నవంబర్ 18వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ సంస్థలో 18 సం. నిండి, ఇంటర్ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేయుటకు అర్హులు. శిక్షణకాలం 5 మాసాలని, పాఠాలు ఇంగ్లీష్, తెలుగు మీడియంలలో బోధిస్తారని, ప్రభుత్వం వారి రిజర్వేషన్స్ పాటిస్తూ ఇంటరులో వచ్చిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారని తెలిపారు.

నీష్ పాయిగా రైతులు కు తక్షణమే పరిహారం అందించాలి

రేలుగుంట/రావికమతం, (విశాఖ సమాచారమ్): రేలుగుంట మండలం లో కొంతలం, కంచుగొమల, బోగాపురం, అత్తసరం, గ్రామాలు లో వ్యవసాయ భూములల్ జనసేన పార్టీ పోడవరం నియోజకవర్గం ఇంచార్జి పి వి ఎస్ ఎన్ రాజు పర్యటించారు. అయన మాట్లాడుతూ రేలుగుంట మండలం ని కరువు మండలం గా ప్రకటించాలని రాజు డిమాండ్ చేశారు.ఈ ప్రాంతల్ చాలా వరకు వరి పంటలు కు తీవ్ర నష్టం కలిగిందన్నారు. స్థానిక రైతులు తో మాటలాడి వారి కష్టాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండలం పార్టీ అధ్యక్షులు బలిజ మహారాజు, దొరబాబు, బాబ్జి, శివాజి, పలువురు నాయకులు రైతులు పాల్గొన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరిపై వైసీపీ నాయకుల వ్యాఖ్యలు సరికావు

పాడేరు, (విశాఖ సమాచారమ్): మద్యం కుంబకోణం పై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గు బాటి పురందేశ్వరి ప్రశ్నలపై సమాధానం చెప్పలేక వైసీపీ ఏంపీ విజయసాయి రెడ్డి వ్యక్తి గత విమర్శలు చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మతం శాంత కుమారి అన్నారు. గురువారం ఆమె ఏలేశ్వరం లో మాట్లాడుతూ గుమ్మడి కాయల దొంగ ఎవరు అంటే భుజాలు తడుముకునే చందం గా విజయసాయి రెడ్డి వ్యవహారం ఉందని ఆమె పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రజా సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గారి పై వైసీపీ నాయకులు లేనిదాని ఆరోపణలు చేయడం తగదన్నారు.

నిజంగానే వైసీపీ ఏంపీ విజయసాయి రెడ్డి గారికి మద్యం కుంభకోణం లో సంబంధం లేకపోతే ఆ విషయాలు ను ఎందుకు మీడియా ముందు చెప్ప లేకున్నారని ఏద్దేవా చేశారు.

అనేక కేసులు ఉన్న విజయసాయి రెడ్డి గారు, ఒక్క అవినీతి మరక లేని మా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలి పై ఆరోపణలు చేస్తే బీజేపీ శ్రేణులు సహించరని అన్నారు.

గత కొన్ని రోజులు గా విజయసాయి రెడ్డి గారి ట్విట్టర్ లో చూసినట్లయితే మా బీజేపీ ఛీఫ్ పురందేశ్వరి గారి పై తలవనిదే అయనకు రోజు గడవనట్టుందని తెలుస్తుందన్నారు.

దీని బట్టే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి గారు అంటే భయం అనే విషయం స్పష్టంగా తెలుస్తుందన్నారు.

బీజేపీ ఛీఫ్ పై ట్విట్టర్ వేదిక గా విమర్శలు చేసే ఏంపీ విజయసాయి రెడ్డి గారు ఏరోజైన పురందేశ్వరి గారు అడిగిన ప్రశ్నలకు ఎందుకు ట్విట్టర్ వేదిక గా సమాధానం ఇవ్వలేక పోతున్నారని అన్నారు.

నిజంగానే రాష్ట్రం లో మద్యం కుంభ కోణం జరగక పోతే వాస్తవాలను బయట పెట్టడానికి వైసీపీ ప్రభుత్వానికి వణుకెందుకని ప్రశ్నించారు..

ఛీఫ్ లిక్కర్‌ని రాష్ట్రం లో విచ్చల విడిగా అమ్ముతు సామాన్య ప్రజల ప్రాణాలు తీస్తూ, ఆడబిడ్డ ల పుస్తెలు తెంచి, కుటుంబాలని చిన్నాభిన్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

చిన్న టీ బడ్డీ లో కూడ నేడు డిజిటల్ పే మెంట్స్ జరుగుతున్న తరుణం లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మద్యం దుకాణాల్లో డిజటల్ పే మెంట్స్ జరగ పోవటం, సక్రమంగా బిల్లులు రాయక పోవటం దేనికి సంకేతం అన్నారు.

ఇక నైనా అవినీతి మరకలు ఉన్న వైసీపీ ఏంపీ విజయసాయి రెడ్డి , పోసాని కృష్ణ, వెళ్ళం పల్లి, సజ్జల వంటి వారు మా బీజేపీ అధ్యక్షురాలి పై అచి తూచి మాట్లాడాలని పేర్కొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కసింకోట మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ బుధవారం ప్రారంభించారు. కోమటి వీధి వద్ద వీధి మంచెట్టు ఏరియాలో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డ్రైన్లు, కల్వర్టులను అమర్నాథ్ ప్రారంభించారు. అలాగే వెదురుపర్తి గ్రామంలో 25 లక్షల రూపాయలు నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. అదేవిధంగా కసింకోటలో 15 లక్షల రూపాయలతో నిర్మించిన బిఆర్ అంబేద్కర్ ఎస్సీ రెల్లి కమ్యూనిటీ హాల్, షాపింగ్ కాంప్లెక్స్ ను మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య మంత్రి జగన్మోహనరెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. గతంలో అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతంలో ప్రజలు అడిగిందే తడవుగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. ముఖ్యంగా రోడ్లు, కాలువల పనులను ఇటీవల కాలంలో ముమ్మరంగా చేపట్టామని అమర్నాథ్ అన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు దంతలూరి దిలీప్ కుమార్, మల్ల బుల్లిబాబు, దంతులూరి శ్రీధర్ రాజు గొల్లవెల్లి శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి: సంక్రాంతి పస్తుందంటే ముందుగా గుర్తొచ్చేది కోడి పందాలు.. కోడి పందాలు లేకపోతే అసలు పండగే లేనంతగా పరిస్థితి మారిపోయింది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలే కాకుండా, దేశంలోనే వివిధ రాష్ట్రాలు, దేశ విదేశాలను నుండి సైతం కోడిపందాల చూసేందుకు ఇక్కడికి వస్తుంటారు. అటువంటి పందెం కోళ్లను పెంచుతున్న పెంపకం దారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వారు అంతగా ఆందోళన చెందాల్సిన పరిస్థితులు ఎందుకు వచ్చాయి ఎందుకు వచ్చాయి వారి ఆందోళనకు ముఖ్య కారణం ఏమిటనేది తెలుసుకుందాం..

ప్రతి ఏటా సంక్రాంతి పండుగకు తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా గోదావరి జిల్లాలో భారీ ఎత్తున కోడిపందాలు జరుగుతాయి. పండుగ మూడు రోజులు పందాల పేరుతో కోట్ల రూపాయల నగదు చేతులు మారుతుంది. అంత విలువైన పందాల కోసం పోటీపడే పందెం కోళ్ళు సైతం లక్షల రూపాయల విలువ కలిగి ఉంటాయి. ఒక జాతి పందెంకోడి తయారీకి సుమారు రూ 25 వెలు వరకు ఖర్చు అవుతుంది. అలా తయారు చేసిన కోడిపుంజులను వాటి రంగు, పొరాట పటిమ, వాటి ఎత్తు ఇలా అనేక రకాలుగా వాటిని వేరుచేసి సుమారు రూ.50 వేల నుంచి రూ. 5లక్షల వరకు వాటిని అమ్ముతారు. ప్రస్తుతం చాలా చోట్ల పందెంకోడి పుంజుల పెంపకం జీవనాధారంగా మారింది. అలా వాటిపై జీవిస్తున్న పలువురుకి కొందరు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ఎప్పుడు ఏం జరుగుతుందో అనే ఆందోళనతో వారు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారు. ఇటీవల పందెం పుంజులు దొంగతనాలు జోరుగా సాగుతున్నాయి. ఎంతో కష్టపడి గుడ్డు దశ నుంచి పొదిగిన తర్వాత ఒకరోజు పిల్ల దగ్గర నుంచి సుమారు ఒక సంవత్సరం కాలం వరకు వాటిని పెంచి పోషించి, వాటికి బలవర్ధకమైన ఇస్తూ, యుద్ధ నైపుణ్యంలో తర్ఫీదు ఇచ్చిన కోడిపుంజులను రాత్రికి రాత్రే దొంగలు ఎత్తుకెళు తున్నారు. అందులో మరీ ముఖ్యంగా సంక్రాంతికి రెండు నెలల ముందు ఈ పందెంకోడి పుంజుల దొంగతనాలు మరీ ఎక్కువగా జరుగుతున్నాయి. దాంతో ఎంతో శ్రమించి, వాటిని పెంచి, వాటి పెంపకంపై లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన పందెం పుంజుల పెంపకం దారులు అందోళన చెందుతున్నారు. ఇటీవల నూజివీడు పరిసర ప్రాంతాల్లో పందెం పుంజుల దొంగతనాలతో పెంపకం దారులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది.

నూజివీడు మండలం రావిచర్ల గ్రామానికి చెందిన మొక్కుమిల్లి శ్రీనివాసరావు ఎంఎస్సీ కాలవ సమీపంలో ఓ పొలంలో ఎంతో ఖరీదైన జాతి కోడిపుంజులను పెంచుతున్నారు. శ్రీనివాసరావు ఆతని భార్య రాత్రి పగలు కూడా వాటిని సంరక్షిస్తూ అక్కడే నివసిస్తున్నారు. ముఖ్యంగా సంక్రాంతి సమీపించడంతో ఇప్పటికే కొన్ని కోడిపుంజులకు పందేలలో తర్ఫీదు తో పాటు, వాటిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారు. అయితే ఆ కోళ్లపై దొంగల ముకా కన్ను పడింది. భార్యాభర్తలు ఇద్దరే మకాం దగ్గర ఉండటం వారు గమనించారు. అంతేకాక ఆ కోళ్ల మకాం కూడా ఊరికి దూరంగా ఉండటంతో చోరీకి స్కెచ్ చేశారు.. రెండు బైకులు, ఆటో వేసుకుని అంత రాత్రి శ్రీనివాసరావు కోళ్ల మకాం దగ్గరకు వెళ్లి భార్యాభర్తలు ఇరువురి గొంతు పై కత్తి పెట్టి బెదిరించారు.. వారు మకాంలో పెంచుతున్న సుమారు రూ.4 లక్షల విలువగల 11 జాతి పుంజులను ఆటోలో వేసుకుని అక్కడ నుంచి పరారయ్యారు. కోళ్ల దొంగతనం ఘటనపై బాధితులు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శ్రీనివాసరావు ఆతని భార్య పద్మావతిని దొంగతనం జరిగిన తీరును గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. వారు తమ వెంట కత్తులు తీసుకువచ్చి తమ గొంతు పై పెట్టి బంపేస్తామని బెదిరించి కోళ్లను అపహరణ చేసినట్లు బాధితులు పోలీసులకు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఏపీలో రూట్ మార్చిన దోపిడీ దొంగలు

ఖరీదైన పందెం కోళ్లపై కన్నేశారు..!

పందెం పుంజుల తయారీ ఎంతో కష్టమైన పని. ముందుగా వికాలమైన ప్రాంతంలో షెడ్డు వేసి వాటి పెరుగుదలకు కావలసిన పరిస్థితులు అక్కడ కల్పించాలి. ఆ తరువాత శ్రేష్ఠమైన బ్రీడర్ జాతులకు చెందిన కోళ్ల నుంచి వచ్చిన గుడ్లను పొదిగించి పిల్లలను తయారు చేస్తారు. ఇటీవల కాలంలో విదేశీ కోడి పుంజుల బ్రీడర్ లైన సేరు, ఫిలిపైన్ జాతులకు మన ఏరియాలో మంచి డిమాండ్ ఉంది. మన దేశీయ బ్రీడర్లతో పాటు విదేశీ బ్రీడర్లను సైతం పెంపకందారులు పెంచుతున్నారు. అలా ప్రత్యేకంగా పెలెక్ట్ చేసిన కోడి పుంజులను చిన్నతనం నుండే మంచి పౌకలు గల ఆహారంతో పాటు, వాటికి వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు డాక్టర్లతో పర్యవేక్షిస్తూ కంటికి రెప్పలా కాపాడుతారు. దాంతో కోళ్ల పెంపకం దారులకు ఒక్కొక్క పుంజు వేల రూపాయల ఖర్చు అవుతుంది. ఇంత ఖర్చు పెట్టి తయారుచేసిన పుంజులను సంక్రాంతికి ముందు అమ్ముకుని లాభాలు ఆశించే సమయంలో కోళ్ల దొంగలు వారి ఆశలపై నీళ్లు జరుగుచున్నారు. ఆలాంటి వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పెంపకం దారులు కోరుతున్నారు.

ఇటీవల నూజివీడులో జరిగిన పందెం కోళ్ళ చోరీలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాక దొంగల కోసం ప్రత్యేక బృందాలతో దర్యాప్తుల చేపట్టారు. నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామని బాధితులకు భరోసా ఇస్తూ వారికి పలు సూచనలు చేస్తున్నారు. పందెం కోళ్ల పెంపకం దారులు తమ కోళ్ల మకాం ల వద్ద రక్షణగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు, అదేవిధంగా సంక్రాంతి సీజన్ సమీపించడంతో పాటు ప్రస్తుతం పదెం కోళ్లకు మంచి డిమాండ్ ఉండడంతో కావలా కట్టుదిట్టం చేసుకోవాలని, అదేవిధంగా పందెం కోళ్ళ మకాములవద్ద ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే తమకు తెలియజేయాలని పోలీసులు అంటున్నారు.

రహదారులు, భూసేకరణ, సంబంధితీ అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా.. కాకినాడ ఎంపీ వంగా గీత తో కలిసి జాతీయ రహదారులు, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ లకు అవసరమైన భూసేకరణ, సంబంధిత అంశాలపై రెవెన్యూ, రోడ్లు భవనాలు, జాతీయ రహదార్లు, సర్వే, ఇరిగేషన్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ జిల్లాలో వాకలపూడి నుంచి అచ్చం పేట మీదుగా జాతీయ రహదారి-516, పిఠాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ సత్వరం పూర్తిచేసి త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. భూ సేకరణ ప్రక్రియను సాధ్యమైనంత మేరకు రైతులకు ఇబ్బంది లేకుండా నిర్వహించాలని, సేకరించిన భూములకు సకాలంలో సొమ్ము చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఆమె అధికారులను కోరారు.

జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారులు, రైల్వే ఓవర్ బ్రిడ్జ్ లకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఇందుకు రెవెన్యూ, సర్వే, ఎన్.హెచ్ అధికారులు ఉమ్మడిగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ప్రధానంగా సామర్లకోట ఎఫిలి రోడ్ నుంచి రాజానగరం వరకు నిర్మిస్తున్న రహదారి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పనులు ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో రోడ్లు భవనాల శాఖ ఎస్ఈ హరిప్రసాద్ బాబు, కాకినాడ ఆర్డీవో ఇష్ట కిషోర్, ఎన్.హెచ్ పీడీ సురేంద్ర నాథ్, ఇరిగేషన్ అధికారులు ఆయా మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణ వ్యాఖ్యలపై దుమారం.. క్షమాపణలు చెప్పిన నీతీశ్ కుమార్

పట్నా: జనాభా నియంత్రణ విషయంలో మహిళల విద్యకున్న ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ బిహార్ సీఎం నీతీశ్‌కుమార్ చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. భాజపా నేతలతో సహా పలువురు నేతలు ఈ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. ఈ వ్యవహారంపై జాతీయ మహిళా కమిషన్ ఛైర్మన్ రేఖా శర్మ స్పందిస్తూ.. నీతీశ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. 'నా వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పున్నాను. నా మాటలతో తప్పుడు సందేశం వెళ్లి ఉంటే వాటిని వెనక్కి తీసుకుంటా' అని అన్నారు.

ఇటీవల బిహార్‌లో నిర్వహించిన కులగణనకు సంబంధించిన నివేదికను మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా నితీశ్ మాట్లాడుతూ.. చదువుకున్న మహిళలు శృంగారంలో తమ భర్తలను నియంత్రించగలరని వ్యాఖ్యానించారు."భర్తల చర్యల వల్ల జననాలు పెరిగాయి. అయితే చదువుకున్న మహిళకు భర్తను ఎలా నియంత్రించాలో తెలుసు. అందుకే ఇప్పుడు జననాల రేటు తగ్గుతూ వస్తోంది" అని మాట్లాడారు. దీనిపై భాజపా తీవ్రంగా స్పందించింది. నీతీశ్ తన వ్యాఖ్యలలో ప్రజాస్వామ్య హుందతనాన్ని దెబ్బతీశారని విమర్శించింది. 'అసెంబ్లీలో అలాంటి వ్యాఖ్యలు సిగ్గుచేటు. ఆయన మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్లు కనపడుతోంది. ఆయన తక్షణమే తన పదవికి రాజినామా చేసి, వైద్యుడిని సంప్రదించాలి' అని పేర్కొంది.

నీతీశ్ వ్యాఖ్యలను రేఖా శర్మ తీవ్రంగా ఖండించారు. 'మహిళల హక్కులు, ఎంపికల విషయంలో ఆయన వ్యాఖ్యలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలి' అని డిమాండ్ చేశారు. అలాగే బిహార్ అసెంబ్లీలోనూ నిరసన వ్యక్తమైంది. 'నా మాటలు వెనక్కి తీసుకుంటున్నా. నేను మీడియా ముందు ఇచ్చిన వివరణను అందరూ చూశారు. ఇంకెందుకు అసెంబ్లీలో ఈ ఆరుపులు' అని నీతీశ్ విపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండే..ఈ వివాదంపై జేడీయూ మిత్రపక్షమైన ఆర్జేడీ నుంచి మద్దతు రావడం గమనార్హం. అయన మాటలను వక్రీకరించకూడదని ఆర్జేడీ నేత, ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ కోరారు.

రాజమండ్రి వెళ్లి పింఛన్ అందజేత

రావికమతం, (విశాఖ సమాచారమ్): రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కవగుంట పింఛను దారునకు వాలంటీర్ ప్రగడ నాయుడు బాబు పించన్ సొమ్ము అందజేసారు. వివరాలు ప్రకారం కవగుంట గ్రామానికి చెందిన పించన్ దారుడు బర్రినకు గంగరాజు రాజమండ్రిలో నివాసం ఉంటున్న ఆయన కుమారుని ఇంటి వద్ద నుంచి స్వగ్రామమైన కవగుంట గ్రామానికి వస్తుండగా నవంబర్ 1న మార్గమధ్యంలో ఆటో బోల్తా పడడంతో గంగరాజుకు బారీగా దెబ్బలు తగిలాయి .ఈ విషయాన్ని రాజమండ్రిలో నివాసం ఉంటున్న ఆయన కుటుంబ సభ్యులు వెంటనే సమాచార అందించడంతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని రాజమండ్రి ఆసుపత్రి కి తరలించారు. దీంతో ఆయన కవగుంట గ్రామానికి రావడానికి అవకాశం లేని కారణంగా వాలంటీర్ నాయుడు బాబు రాజమండ్రి లాలాచెరువు సమీపంలో ఉన్న గంగరాజు వద్దకు వెళ్లి పింఛను సొమ్ము 2750/రూపాయలు అందజేసి ఆయన యొక్క బేదార్యాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏ ఆశయంతో అయితే వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టారో దానిని చొమ్ము చేయకుండా పనిచేయడం ఎంతో అనందంగా ఉందన్నారు.సేవా దృక్పథంతో సుధీర ప్రాంతంలో ఉన్న వ్యక్తి వద్దకు వెళ్లి పింఛను సొమ్ము ఇచ్చి రావడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఇదే స్ఫూర్తితో మన గ్రామపంచాయతీలో ఉన్న ప్రజలకు మరింత సేవా భావంతో పనిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ పీవు అప్పారావు, ఏ పెంటబాబు తదితరులు ఉన్నారు.

విశాఖ ఉక్కు దీక్షకు నిరసనగా విద్యాసంస్థలు బంద్

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి స్కూల్లో బంద్ విజయవంతం బుధవారం జిల్లా పరవాడ మండలంలో. విశాఖ ఉక్కు మండలంలో పలు విద్యాసంస్థలు ఎస్ఎఫ్ఐ, దీక్షలకు నిరసనగా ప్రభుత్వ కాలేజులు సిబటియు, ఇద్యా అధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిబటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యవారాయణ మాట్లాడుతూ 32 మంది విద్యార్థి యువజన ప్రాణ త్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని బిజెపి ప్రభుత్వం ప్రవేటీకరించాలని చూస్తుందని ఈ చర్యలకు నిరసనగా విశాఖ ఉక్కు కార్మికులు చేస్తున్న దీక్షలు నవంబర్ 8 నాటికి 1000 రోజులకు పూర్తి అయ్యింద న్నారు. ఏజవన హామీలు భాగంగా కడప ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయవలసిన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఏర్పాటు చేయకపోవడం రాష్ట్ర ప్రజలను యువతను మోసం చేయడమే అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం కడపలో ఉక్కు పరిశ్రమ కోసం జరిగే బంద్ ఒక పొచ్చరిక అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ చర్యలను ఆపాలని పరిశ్రమని పరిరక్షించాలని గని శెట్టి డిమాండ్ చేస్తూ. హాస్టల్ మౌలిక సదుపాయా లు కల్పించి మెస్ కాస్మెటిక్ చార్జీలను పెంచా లన్నారు. పరవాడ మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశా రు. లంకెలపాలెం, పరవాడ బాయ్స్, గర్ల్స్ హై స్కూల్, ప్రభుత్వ జూనియర్ కాలేజ్, దేశ పాత్రుని పాలెం హై స్కూల్ బంద్ నిర్వహకులు బంద్ చేయించారు. ఈ సందర్భంగా విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిబటియు జిల్లా నాయకులు వివి రమణ, ఇద్యాజిల్లా అధ్యక్షురాలు పి. మాణిక్యం ఎస్ఎఫ్ఐ నాయకులు విజయ, కిరణ్, జి . యమ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో.....!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)

సెల్: 8522825622 సూరగాని సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

అదే సమయంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్స్) వ్యవస్థాపకులలో మొహమ్మద్ అలీ, మొహమ్మద్ షఫీఖ్‌లు భారతదేశంలో సాగుతున్న ఖిలాఫత్ ఉద్యమం తరుపున రష్యాదేశం మద్దతుకోసం ప్రయత్నించారు. అంటే వీరు మన దేశం కోసం కాక వేరే దేశాలలోని వారి ముస్లిం మతస్థుల కోసం పాటుడినవారే.

అదేవిధంగా భారత్ కమ్యూనిస్టు ఉద్యమ పితామహుడు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపనలో కీలక భూమిక పోషించిన ఎమ్.ఎన్.రాయ్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా పార్టీని ప్రారంభించడానికి ముందుగానే 1917లోనే మెక్సికన్ కమ్యూనిస్టు పార్టీని ప్రారంభించారు.

అంటే కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్స్) ను ప్రారంభించిన వారంతా ఒకే జాతి, ఒకే జాతియ భావాలతో ప్రేరేపితమైన వారు కాదు. అలాగే ఒకరు అమెరికన్ స్త్రీని సహచరిగా (అంటే భార్య అవునో కాదో తెలియదు). ఇంకొకరు రష్యన్ స్త్రీని సహచరిగా చేసుకున్నవారు. అలాగే ఆ స్త్రీలతో కలసి వివిధ దేశాలలో పని చేశారు. అలాగే ఒక ప్రక్క మన దేశం స్వాతంత్ర్యం కోసం పోరాడుతూ ఉంటే అది పట్టనట్లు టర్కీ దేశంలో వారి మతస్థుల కోసం ఆరాటపడినవారితో కలసి సి.పి.ఐ. పార్టీని ప్రారంభించారు.

అంటే! మాతృభూమి అయిన భారతదేశంపై ప్రేమతో కాక కమ్యూనిస్టు పార్టీని విస్తరించాలనే దృఢ సంకల్పంతో మన దేశంలో సి.పి.ఐ. పార్టీని ఏర్పాటు చేశారనేది అర్థమవుతుంది.

అంటే మన భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూర్వమే కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్స్) ఆవిర్భవించినా, ఆ పార్టీకంటూ ప్రత్యేక ఎజెండా ఏమిలేదు. అలాగే ప్రజలకోసం, దేశం కోసం, స్వాతంత్ర్యోద్యమం కోసం నిర్దిష్టమైన కార్యక్రమాలు చేయకుండా, అప్పటికే స్వాతంత్ర్యోద్యమానికి సారథ్యం వహిస్తున్న మహాత్మాగాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్‌లో కలిసి ఆ కాంగ్రెస్ పార్టీలో అంతర్భాగమై ఆ పార్టీలో కమ్యూనిస్టు సిద్ధాంతాలను, భావజాలాన్ని, పార్టీయొక్క అంతర్జాతీయ అజెండాను చొప్పించడానికే పని చేశారు.

అదే విధంగా దేశవ్యాప్తంగా కమ్యూనిజానికి ప్రభావితమైన అనేక మంది యువకులు గ్రూపులుగా కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించారు. వారంతా సి.పి.ఐ. పార్టీ క్రింద కాకుండా ఎవరికి వారుగా స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్నారు. వీరిలో ముఖ్యులు విప్లవ కారులైన భగత్‌సింగ్, రాజగురూ, సుఖదేవ్, చంద్రశేఖర్ ఆజాద్ మొదలైనవారు. వీరంతా కమ్యూనిస్టుల నినాదాలను నినదించడం వల్ల వీరిని కూడా కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా సభ్యులుగా భావించారు. ఈ అతివాద ఉద్యమాలను అణచివేయడానికి, కమ్యూనిస్టులు సాగిస్తున్నారనే భ్రమతో బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్టులపై అనేక అంక్షలు విధించింది. అనేక కుట్ర కేసులు కూడా పెట్టింది. ఈ కారణాల వల్ల 1920 సం.లో జ్ఞా పార్టీని ప్రకటించినా, ఆ పార్టీ కార్యకలాపాలు 1925వ సం.. వరకు కనబడలేదు.

1925 వ సం. డిసెంబర్ 25వ తేదీన కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (CPI) భారతదేశంలో మొదటి సమావేశం కాన్పూర్‌లో 500 మంది సభ్యులతో జరిగింది. ఈ సదస్సును శ్రీ సత్యభక్త అనే ఆయన ఏర్పాటు చేశారు. శ్రీసత్యభక్త 'జాతీయ కమ్యూనిజం' కోసం ప్రతిపాదనచేశారు. దీనికి శ్రీ సత్యభక్త ప్రతిపాదించిన భారతీయ విలువలతో కూడిన 'జాతీయ కమ్యూనిజం' కు విదేశీ భావజాలం, విదేశీ వనితలతో సంబంధాలు, విదేశీ జాతులకు చెందిన వ్యవస్థాపక సభ్యుల నుండి మద్దతు రాకపోవడంతో సమావేశ వేదిక నుండి వెళ్ళిపోయారు. ఈ సమావేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (CPI) పేరును సభ ఆమోదించింది.

బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్ట్ కార్యకలాపాలపై సాధారణ నిషేధం విధించిన కారణంగా CPI సంస్థాగతంగా 1942 వరకు బలపడలేదు.

రెండవ ప్రపంచయుద్ధంలో రష్యా, బ్రిటిష్ దేశాలు రెండూ ఒకే కూటమిలో ఉన్న కారణంగా బ్రిటిష్ ప్రభుత్వానికి భారత కమ్యూనిస్టు పార్టీ సహాయం చేయాలని సోవియట్ రష్యా కమ్యూనిస్టు ప్రభుత్వం ఏలుపు ఇచ్చింది. దానితో కమ్యూనిస్టులు భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనకుండా బ్రిటిష్ పాలనకు వంతపాడారు. అలాగే బ్రిటిష్ వారికి సహకరించారు. దానికి ప్రతిగా బ్రిటిష్ ప్రభుత్వం 1942లో కమ్యూనిస్టులపై ఉన్న అంక్షలను ఎత్తివేసింది.

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చాక CPI పార్టీ బలపడింది. దేశంలో 1952, 1957, 1962 సం..లలో జరిగిన ఎన్నికల్లో తక్కువ సీట్లు సాధించినా పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది.

1957 సం.లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (CPI) పార్టీ కేరళ రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించి భారతదేశంలో మొట్టమొదటి కాంగ్రేసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచింది. ఇ.ఎమ్.ఎస్.నంబూద్రిపాద్ దేశంలో మొట్టమొదట కాంగ్రేసేతర ముఖ్యమంత్రి అయ్యారు.

CPI పార్టీకి అనుబంధంగా 1. అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (AITUC) 2. అఖిల భారత యువజన సమ్మ (AIYF), 3. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (AISF), 4. జాతీయ భారత నారీ సమాఖ్య, 5. అఖిల భారత కిసాన్ సభ (రైతు సంఘం), 6. భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్, 7. అఖిల భారత ప్రభుత్వ ఉద్యోగుల సమ్మ వంటి అనేక కార్మిక, కర్షక, మహిళా, విద్యార్థి, యువజన

ఉద్యోగ సంఘాలు చాలా బలంగా ఉన్నాయి. ఎందుకంటే దేశంలో ప్రభుత్వాలకు వ్యతిరేకంగా హక్కులకోసం, ఆ సమూహాలకు లాభం చేకూర్చడానికి ముందుండి దేశంలో సమ్మెలు, ఉద్యమాలు నడిపించడంలో కీలక భూమికను పోషిస్తున్నాయి. చట్టసభల్లో సభ్యుల బలం తక్కువగా ఉన్నప్పటికీ, ప్రజాబలం లేకపోయినప్పటికీ ఈ అనుబంధ సంస్థలు రొడ్డెక్కగలం విప్పి, సమ్మెలు చేసి వాటికి కావలసిన డిమాండ్‌లు నెరవేర్చుకోవడంలో సఫలం అవుతున్నాయి. అందుకే ఆ వర్గాల్లో ఆ సంఘాలకు మద్దతు లభిస్తోంది.

(మిగతా రేపటి సంచికలో)

'ప్రతిపక్ష నేతలపై అనుచిత పోస్టులు పెట్టినా చర్యలు తప్పవు'

విజయవాడ: సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణిస్తాంది నేర దర్యాప్తు సంస్థ. ఈ క్రమంలో ఎవరి మీద పోస్టులు చేసినా వదలబోమని తాజాగా హెచ్చరించింది. సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల అంశాన్ని దృష్టి సారించామని, నిబంధనల్ని ఎవరు ఉల్లంఘించినా చర్యలు తప్పవని ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ హెచ్చరించారు.

"సీఎంపై, వారి కుటుంబసభ్యులపైనా అనుచిత పోస్టులు పెడుతున్నారు. మారుపేర్లతో పెడితే ఎవరికీ తెలీదని అనుకోవడం పొరపాటు. ఫేక్ అకౌంట్లను పట్టుకోలేమని అనుకోవడం సరికాదు. ఫేక్ అకౌంట్లను నడిపే వారిని పట్టుకుని చర్యలు తీసుకుంటాం. ఇలాంటి వారిని ప్రోత్సహించే వారిపైనా కఠిన చర్యలుంటాయి. హైకోర్టు జడ్జిలపైనా అనుచిత పోస్టులు పెడుతున్నారు. ఇటీవల మహిళా జడ్జిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంశంపైనా దృష్టిపెట్టాం" అని ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ పేర్కొన్నారు.

బుధవారం ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ విజయవాడలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఈ మధ్య కాలంలో మంత్రులపైన అనుచిత పోస్టులు పెడుతున్నారు. మహిళా నేతలపైనా అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారు.ఇలాంటి అనుచిత పోస్టులు పెట్టినవారిపై కచ్చితంగా చర్య లుంటాయి.

అలాగే ప్రతిపక్ష నేతలపైనా సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులను పరిశీలిస్తున్నాం. ఎవరి మీద అయినా నరే సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే చూస్తూ ఊరుకోం. కఠిన చర్యలు మాత్రం తప్పవు అని స్పష్టం చేశారాయన.

సోషల్ మీడియాను చాలా మంది దుర్వినియోగం చేస్తున్నారు. సోషల్ మీడియాను పాజిటివ్‌గా ఉపయోగించుకోవాలి. దీనిపై మరింత అవగాహన కల్పించాలని భావిస్తున్నాం అని సంజయ్ తెలిపారు.

గత ఏడాది 1450 పోస్టులు.. ఈ ఏడాది 2164 సోషల్ మీడియాలో వచ్చిన అభ్యంతర మెసేజ్‌లను తొలగించాం. న్యాయ వ్యవస్థపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. అసరమైతే పీరి ఆస్తులు సీజ్ చేయడానికి వెనకాడం. ప్రతిపక్షాలపై అసభ్యకర పోస్టులపై కూడా కఠినంగా వ్యవహరిస్తున్నాం. ఈ విధంగా 45 తప్పుడు పోస్టులని గుర్తించాం. ఇతర దేశాలలో ఉండి అక్షిల, అసభ్యకర పోస్టులు పెట్టేవారిపై కేసులు నమోదు చేస్తాం. అయా దేశాల ఎంబసీలో సంప్రదింపులకు సీఐడీ ప్రత్యేక బృందాలు పంపించాం. యూకే, అమెరికా దేశాలకు సీఐడీ బృందాలు పంపాం. ఇప్పటికే 45 కేసుల్లో ఐదుగురిపై ఎల్‌వోసీ ప్రొసీడింగ్స్ చేపట్టాం. రాజకీయ పార్టీలపై ఉన్న అభిమానంతో అసభ్యకరపోస్టులు పెట్టి భవిష్యత్‌ను అంధకారం చేసుకోవద్దు" అని సీఐడీ సూచించింది.

సోషల్ మీడియా అకౌంట్లను వ్యక్తిగత దూషణలకు వినియోగించొద్దు. హైకోర్టు న్యాయమూర్తిపై అనుచిత పోస్టింగ్‌లు 19 మందికి నోటీసులు ఇచ్చాం. ఇందులో బుద్ధా వెంకన్న కూడా ఉన్నారు. గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేరు మీద గోరంట్ల రామ్ అకౌంట్ నడుపుతున్నారు. అయనకు నోటీసులు ఇచ్చాం. సోషల్ మీడియాలో అసభ్యకర మెసేజ్‌లు పెట్టే 2,972 మందిపై సైబర్ బుల్లియింగ్ షీట్స్ ఓపెన్ చేశాం. సీఎం, అయన కుటుంబ సభ్యులని ఉద్దేశించి అసభ్యకర పోస్టులు పెడుతున్న అకౌంట్లని గుర్తించాం. సోషల్ మీడియా పేరుతో పరిధి దాటి అసభ్యకరమెసేజ్‌లు పెడితే కఠినంగా వ్యవహరిస్తాం" ఏపీ సీఐడీ స్పష్టం చేసింది.

పిటిషనర్లతో స్నేహ పూర్వకంగా మాట్లాడాలి

విజయనగరం: పిటిషన్ల తీవ్రతను క్షేత్ర స్థాయి లో పరిశీలించి నాణ్యమైన పరిష్కారాన్ని ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నగరిక్కి సూచించారు. అదే విధంగా పిటిషనర్ల తో స్నేహ పూర్వకంగా మాట్లా డి వారి సమస్యను పరిష్కరించాలని తెలిపారు.బుధవారం తెర్లాం మండలం లో జగనన్నకు చెపుదాం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి కలెక్టర్ వినతులను స్వీకరించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. గడువు లోగా వినతులను పరిష్కరించాలని , నాణ్యమైన రెజ్జెస్ట్‌ల్ ఎలా చేయాలనే అంశాల పై అధికారులకు దిశా నిర్దేశం చేసారు.

బుధవారం మండల స్థాయి జే కే సి లో తెర్లాం మండలం లో మొత్తం 48 వినతులు అందాయి. పీటిల్ ఎక్కువగా రెవెన్యూ కు చెందినవి 20 కాగా సోషల్ వెల్ఫేర్ శాఖ కు చెందినవి 13 , హౌసింగ్ కు 2 , విద్యుత్ శాఖ కు సంబంధించినవి 4 , వెటర్నరీకి సంబంధినవి 2 కాగా వైద్య విధాన పరిషత్, ఉన్నత విద్య, వ్యవసాయం, పబ్లిక్ హెల్త్, ఇరిగేషన్, సర్వే, పంచాయతి రాజ్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున వినతులు అందాయి. ఈ వినతుల స్వీకరణ లో కలెక్టర్ తో పాటు జేసి మయూర్ అశోక్, బొత్సలి ఆర్.డి.ఓ శ్రీ సాయి, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్, ఎం.పి.డి.ఓ రామకృష్ణ, తహసిల్దార్ రత్నకుమార్, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గిరిజన సమ్మేళనంలో సాంస్కృతిక విద్యార్థులకు బహుమతి ప్రదానం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం విశాఖపట్నం వారి ఆధ్వర్యం లో ఈనెల 2 వ తేదీ నుంచి 8 వ తేదీ వరకు గిరిజన యువ సమ్మేళనం కార్యక్రమం జరిగింది, అచ్యుతాపురం ఎమ్ ఎస్ ఎమ్ ఈ టెక్నాలజ్ సెంటర్ నందు ముగింపు కార్యక్రమం నిర్వహించటం జరిగింది, కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్ ఎస్ ఎమ్ ఈ డిప్యూటీ జనరల్ మేనేజర్ జ.ప్రసాదరెడ్డి సాంస్కృతిక పోటీల విజేత లకు నగదు బహుమతులు అందజేారు, నాట్య ప్రదర్శన పోటీలలో మొదటి బహుమతి గడ్చిరోలి (మహారాష్ట్ర), రెండవ బహుమతి గయ (బీహార్) , మూడవ బహుమతి మల్కాజ్‌గిరి (ఒడిశా), దేశభక్తి మరియు జాతి పునర్నిర్మాణం అనే అంశం పై నిర్వహించిన వక్తృత్వ పోటీల లో ప్రధమ మరియు తృతీయ బహుమతి గయ (బీహార్) ద్వితీయ బహుమతి జుమూయి (బీహార్) సాధించారు, కార్యక్రమం లో బీహార్, మహారాష్ట్ర, ఝార్ఖండ్ మరియు ఒడిశా రాష్ట్రాల నుంచి వచ్చిన గిరిజన యువత వారి యొక్క సాంప్రదాయ పద్ధతిలో ప్రదర్శనలు ఇచ్చారు , కార్యక్రమం లో ఎమ్ ఎస్ ఎమ్ ఈ మేనేజర్ రాజు కుమార్ యువతకు ప్రశంన పత్రాలు అందించారు , కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్రం ఏ పి ఎస్ రామ ప్రసాద్ గారు, ఎన్ ఎస్ ఎస్ జాతీయ అవార్డు గ్రహీత ఆర్ లీలా ప్రసాద్ రెడ్డి, ఎన్ వై కె ప్రసన్న లక్ష్మి , జాతీయ యువ వాలంటీర్ లు కె సత్య సాయి మరియు గుంపాన గణేష్ పాల్గొన్నారు అని జిల్లా యువ అధికారి జ మహేశ్వరరావు గారు తెలిపారు.

స్వామియే శరణం అయ్యప్ప

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస రాములమ్మ థియేటర్ రోడ్డు బంగ్లామెట్ట లోగల స్కూల్ బిల్డింగ్ లో 26వ సారి పీఠం పెట్టడం జరిగింది ఈ పీఠంలో స్వాములు కి ఎటువంటి ఇబ్బంది అవస్థలు పడకుండా సూరిబాబు గురుస్వామి పీఠంలోనే బిక్ష మరియు రాత్రిపూట కైంకరం ఏర్పాటు చేసుకుంటారు అదే విధంగా మొదటి నుంచి కూడా అదే పీఠంలో మాల వేసినటువంటి స్వామి ఉప్పాడ అప్పల రెడ్డి స్వామి తొమ్మిదవ సారి మాల వేశారు ఈ సందర్భముగా అయ్యప్ప స్వామి మండల పూజ 41 దినములు కూడా ఈ పీఠంలో స్వాములు అందరికీ (40 మంది) మధ్యాహ్నం బిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఠం సభ్యులు అందరూ కలిసి ప్రతి బుధవారం పడిపూజ పెట్టి అయ్యప్ప విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు చేస్తారు అదేవిధంగా స్వామివారికి రవ్వుల డోల్లకత్తే, తాళాలు చప్పటలతో భజన గీతాలు పాడుతూ భజనలు చేస్తారు. ఈ పీఠం లో భక్తులుగా అప్పలరాజు స్వామి, ప్రసాద్ రెడ్డి స్వామి, చంద్రమౌళి స్వామి, కేశవస్వామి, కూర్మ రావు స్వామి, నర్సింగరావు స్వామి,విష్ణు స్వామి ,కూర్మారావు ,స్వామి , కొండవు వెంకట్ స్వామి ,కొండవు శంకర్ స్వామి ,పూత (కొన స్వామి అప్పల రెడ్డి స్వామి, అప్పలరాజు స్వామి (మార్కెట్) మొదలు వారు పాల్గొనడం జరిగింది.

తక్షణమే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

దిన్ బాబు

రాంబిల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో సగటు వర్షపాతం చాలా తక్కువగా నమోదై సుమారు 350 మండలాలు కరువులో అల్లాడుతూ ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి తూతూ మంత్రంగా చేతులు దులుపుకున్నారన్నారు.ఎప్పటికీ టిడిపి మాత్రమే రైతు పక్షపాతి అని రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు వసంతవాడ దిన్ బాబు బుధవారం నాడు కట్టుబోలు గ్రామంలో బాబు మూరిటీ భవిష్యత్ గ్యారెంటీ యాత్రలో రైతులతో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కరువు మండలాలను ప్రకటించడంతో పాటు, రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించామని గుర్తు చేశారు.ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాంబిల్లి మండల రైతుల పరిస్థితి దిగజారిందని, కరువు కాటకాలు వచ్చినప్పుడు రైతులను ఆదుకోలేని ఈ ప్రభుత్వాన్ని వెంటనే గద్దె దించడానికి రైతన్నలంతా ముందుకు రావాలని, కరువు కాటకాలు,నగుబు వర్షపాతం నమోదు కానప్పుడు రైతును ఆదుకునే బాధ్యత ప్రభుత్వానికి కాదా అంటూ ఆయన ప్రశ్నించారు? వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని లేనిపక్షంలో రైతుల తరపున తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ నెల 11వ తేదీన మరోసారి తెలంగాణకు ప్రధాని

ప్రధాని నరేంద్రమోదీ మరోసారి తెలంగాణకు రానున్నారు. నిన్న ఎల్బీ స్టేడియంలో జరిగిన బీసీ ఆత్మగౌరవ సభలో ఆయన పాల్గొన్నారు. నాలుగు రోజుల్లోనే మళ్లీ హైదరాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 11వ తేదీన ఆయన తెలంగాణకు రానున్నారు. ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి ప్రధాని మోదీ చేరుకుంటారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే మాదిగల విశ్వరూప బహిరంగ సభలో పాల్గొంటారు. ఈ సభలో ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీ హామీ ఇవ్వవచ్చునని ప్రచారం సాగుతోంది.

ఈ నెల 11న సాయంత్రం గం.4.45 నిమిషాలకు మోదీ బేగంపేట విమానాశ్రయం చేరుకుంటారు. గం.5కు రోడ్డు మార్గంలో పరేడ్ మైదానంకు చేరుకుంటారు. గం.5 నుంచి గం.5.45 వరకు పరేడ్ మైదానంలో సభలో ఆయన ప్రసంగిస్తారు. మోదీ గం.5.55 నిమిషాలకు తిరిగి బేగంపేట విమానాశ్రయానికి చేరుకొని, గం.6కు బేగంపేట నుంచి మోదీ ఢిల్లీకి చేరుకుంటారు.

నమ్మివాని పేట గ్రామంలో స్మశానవాటికకు 25 లక్షల రూపాయలు మంజూరు చేసిన మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే అవంతి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): బుధవారం ప్రారంభించిన పనులను పరిశీలించిన 1వ వార్డు కార్పొరేటర్ అక్కరమని రామునాయుడు మరియు 2వ వార్డు ఇంచార్జి సరళ రాణి ,వరుణాకర్ రెడ్డి.

ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా నమ్మివాని పేట స్థానిక ప్రజలు తమ గ్రామ స్మశానవాటికలో తగు సదుపాయల కొరకు అప్పటి ప్రభుత్వాలకు ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేశామని, అప్పటి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు కూడా విన్నవించుకున్నామని కానీ గత పాలనలో ఎవరూ పట్టించుకోలేదని కానీ ఇప్పటి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్ రావు ఇచ్చిన మాట తప్పనని....తమ సమస్యను చెప్పిన వెంటనే తమ గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, గ్రామ స్మశానవాటిక సదుపాయాల కొరకు సిసి రోడ్డు వేయించారని, త్రాగు నీరు బోరు వేయించారని ఇవి కాకుండా ఇప్పుడు గ్రామ అభివృద్ధి కొరకు 25 లక్షల రూపాయిలు మంజూరు చేసి ఈరోజు పనులు ప్రారంభించారని తమ అభిమాన నాయకుడు అవంతి శ్రీనివాసరావు కి ఎప్పుడు మా గ్రామ ప్రజలంతా రుణపడి ఉంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వార్డ్ బిసి సెల్ ప్రెసిడెంట్ పీతల వెంకటప్పారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశి రెడ్డి, విద్యార్థి విభాగ జిల్లా అధ్యక్షుడు నమ్మి లక్ష్మణ్, సీనియర్ నాయకులు చిల్లా సూరినాయుడు, ex కౌన్సిలర్ చెట్ల ఎల్లయ్య రెడ్డి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ కంచిపాయిన వెంకటరావు, నమ్మివానిపేటలి సచివాలయ కన్వినర్ నమ్మి మాధవ, వైద్య విభాగ అధ్యక్షుడు జగన్నాథ ఎల్లాజి,నమ్మి శ్రీరాములు, సీనియర్ నాయకులు సరగడ నాగిరెడ్డి, సంతపేట యూత్ సరగడ బుజ్జి రెడ్డి, కల్లాల భద్రయ్య రెడ్డి, ఎరుకు అప్పారావు , మహిళ ప్రెసిడెంట్చిల్లా ప్రమీల, చెట్ల అప్పలనూరమ్మ, జీరు పద్మ, చిల్లా కృష్ణవేణి, మద్ది లక్ష్మి, తదితర స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు పరామర్శించిన డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): అరుకువాడకు చెందిన దేముడమ్మ, రాజులమ్మ, లక్ష్మిలు సామాజిక సాధికార యాత్ర అనంతరం తిరుగు ప్రయాణంలో గాయపడి కింగ్ జార్జ్ ప్రభుత్వ ఆసుపత్రిలో శరీర పునర్నిర్మాణ విభాగంలో చికిత్స పొందుతున్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు వారిని పరామర్శించి పండ్లు అందజేశారు, వారికి అవసరమైతే వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెట్, సంబంధిత వైద్యులకు సూచన చేశారు.ఇదిలా ఉండగా మంగళవారం నాడు వారి కుటుంబ సభ్యులకు వైసిపి పార్టీ తరపున ఒక్కొకరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

జగనన్నకు చెబుదాం లో వచ్చే అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలి

అనకాపల్లి/మునగపాక, (విశాఖ సమాచారం): జగనన్నకు చెబుదాం (స్పందన)కు వచ్చే అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం మునగపాకలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులు, ఫిర్యాదులు స్వీకరించారు. సమాధానంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలియ జేయాలన్నారు. అర్జీలను వేగంగా పరిష్కరించాలన్నారు. జగనన్నకు చెబుదాం (స్పందనకు) 178 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా భూ సమస్యలు, రేషన్ కార్డుల దరఖాస్తులు వచ్చాయి. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ రాజ్, అర్జిట్ ఏ.వినికృష్ణ దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వైకాపా మంత్రులది బస్సు యాత్ర కాదు

ఎస్సీ ఎస్టీ జీసీలపై దండ యాత్ర

అనకాపల్లి, (విశాఖ సమాచారం): మండలంలోని కోరూరు పంచాయతీ, భూపతి పాలెం గ్రామంలో జరిగిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొన్నారు. వైకాపా మంత్రులకి సాధికార బస్సుయాత్ర కాదని బీసీ ఎస్సీ ఎస్టీలపై దండయాత్రనిపీలా అన్నారు. ఈసందర్భంగా ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. అంతకుముందు క్లస్టర్ పరిధిలోని టీడీపీ శ్రేణులతో భవిష్యత్తుకు గ్యారెంటీ ఆప్షన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, బూత్ , యూనిట్ క్లస్టర్ ఇంచార్జిలు, అభిమానులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమర్నాథ్ కు ధన్యవాదాలు తెలిపిన అనకాపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు



అనకాపల్లి, (విశాఖ సమాచారం): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడంపై రాష్ట్ర పరిశ్రమల ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ను ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ నాయకులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనకాపల్లి ప్రెస్ క్లబ్ తరపున ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పెంటకోట జోగినాయుడు,జిల్లా నాయకులు మల్ల భాస్కరరావు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు,ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొయిలాడ చంద్రశేఖర్,ప్రధాన కార్యదర్శి సిహెచ్ సర్వారావు, కోశాధికారి డి రామచంద్రరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు వై.వి రమణాజి,మద్దాల కృష్ణ.వి కిరణ్ కుమార్,త్రినివాస్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు.

జగన్మోహన్ రెడ్డికి పాలాభిషేకం చేసిన జర్నలిస్టులు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టులకు ఇంటి స్థలాలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ అనకాపల్లి రింగ్ రోడ్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనకాపల్లి జర్నలిస్టుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి జర్నలిస్టులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ పాలాభిషేకం కార్యక్రమంలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, అనకాపల్లి పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకి రామరాజు, జిల్లా యువజన విభాగం బొడ్డేడ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండే జర్నలిస్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పెంటకోట జోగినాయుడు, జిల్లా ఏపీ డబ్ల్యూజే నాయకులు మల్ల భాస్కర రావు, ఏపీయూడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొయిలాడ చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి చాగంటి సర్వారావు,కోశాధికారి రెడ్డి రామచంద్ర రావు, జర్నలిస్టులు బి కొండలరావు, పిల్ల చంద్రశేఖర్, పి.వీరబాబు, కాంట్రిగోల సతీష్ కుమార్, దళపతి భాను, వై.వి రమణాజి, అజయ్ కుమార్, నానాజి, బి కిరణ్ కుమార్, బుదిరెడ్డి మధు, జనార్ధన్, అజయ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా ఉండే జర్నలిస్టులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాబినెట్లో మూడు సెంట్లు ఇళ్ల స్థలం కేటాయించడానికి కేబినెట్ ఆమోదం తెలపడం పై హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.ఆంధ్రప్రదేశ్ చరిత్రలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయించడం జరిగిందని మళ్లీ ఇప్పుడు ఆయన తనయుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టుల సమస్యను దృష్టిలో పెట్టుకొని అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించడం శుభ పరిణామం అని అన్నారు. బహుశా ఏ ముఖ్యమంత్రి జర్నలిస్టులకు ఇటువంటి కార్యక్రమం చేయలేదని ప్రసాద్ అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా జర్నలిస్టుల సమస్యలను గుర్తించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి అక్రిడేషన్ జర్నలిస్టుకు మూడు సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని క్యాబినెట్ ఆమోదం తెలపడం హర్షనీయమని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని రంగాల వారికి తగిన న్యాయం జరిగిందని ఇప్పుడు జర్నలిస్టులకు కూడా సరైన న్యాయం జరిగిందని బొడ్డేడ ప్రసాద్ అన్నారు.

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు డైట్ కళాశాల విద్యార్థి

అనకాపల్లి, (విశాఖ సమాచారం): ఈ నెల 2,3 తేదీల్లో జరిగిన జె ఎన్ టి యు జ వి ఇంటర్ కాలేజెట్ కబడ్డీ పోటీలలో స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో సీ.ఆర్.ఈ ఫార్మ్ ఇయర్ కి చెందిన కే.తేజ సెలెక్ట్ అయ్యి ఈ నెల 9 నుంచి 12 వరకు సౌత్ జోన్ అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో పాల్గొంటారు అని కళాశాల ఫిజికల్ డైరక్టర్ సీ.హెచ్.త్రినివాస్ రావు తెలియచేశారు.తమ కళాశాల విద్యార్థిని అంతర్ విశ్వవిద్యాలయాల పోటీలలో ఎంపిక కావడం పట్ల కళాశాల ఛైర్మన్ దాడి రత్నాకర్ , ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠ రావు డీన్ అకడమిక్స్ డాక్టర్ కే.పార్వతి , అకడమిక్స్ కోఆర్డినేటర్ కృష్ణనాగ్ మరియు కళాశాల అధ్యాపక సిబ్బంది హర్షం వ్యక్తం తెలిపారు.

దిశ యాప్ పేరుతో ఏదో దందా నడుస్తోంది: నారా లోకేశ్

ఆంధ్రప్రదేశ్ లో దిశ యాప్ పేరుతో ఏదో దందా నడుస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ సందేహం వ్యక్తం చేశారు. పురుషుల మొబైల్స్ లో ఆ యాప్ ను బలవంతంగా డౌన్ లోడ్ చేయించడం అనుమానాలకు తావిస్తోందని చెప్పారు. జగనాసుర పాలనలో రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. ప్రభుత్వం తెచ్చిన దిశ చట్టానికే దిక్కూ మొక్కూ లేదు.. మహిళల భద్రత కోసమని తెచ్చిన దిశ యాప్ ను బలవంతంగా డౌన్ లోడ్ చేయించడమేంటని ప్రశ్నించారు.

దిశ యాప్ డౌన్ లోడ్ విషయంలో సైనికుడిపై పోలీసులు దాడి చేసిన ఘటనపై లోకేశ్ స్పందించారు. దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో ప్రాణాలను పణంగా పెట్టే సైనికుడు రాష్ట్రానికి వస్తే ఆయన ప్రాణానికే రక్షణ లేకుండా పోయిందని తీవ్రంగా మండిపడ్డారు. యాప్ ను బలవంతంగా డౌన్ లోడ్ చేయించడమేంటని ప్రశ్నించినందుకు అనకాపల్లి జిల్లా రేగుపాలేనికి చెందిన సైనికుడు నయీద్ అలీముల్లాపై దాడి జరిగిందన్నారు. పోలీసులే గుండాల్లాగా సయీద్ పై దాడి చేశారని లోకేశ్ విమర్శించారు.

భీమిలి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

భీమునిపట్నం, (విశాఖ సమాచారం): భీమిలి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం తగరపువలస భీమిలి రోడ్డు లో గల ప్రెస్ క్లబ్లో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.ఈ ఎన్నికలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ని గా డీజే.మోహన్ కుమార్ ఉప అధ్యక్షుడినిగా జయంత్,ప్రధాన కార్యదర్శి గణపతిరావు సహాయ కార్యదర్శి రోజా,ట్రెజరర్ బోని. ఈశ్వర కుమార్ ను అలాగే ముఖ్య సలహాదారులుగా పి. రంగధామారావు,జి. శ్రీనివాస రెడ్డి, వెంకట్ ను,ఎగ్జిక్యూటివ్ బాడీ సెంబర్లుగా చిరంజీవి,బోని.ఆదిరాజు, ఎ. త్రిమూర్తులు, బోయి అప్పలరెడ్డి లను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు డీజే. మోహన్ మాట్లాడుతూ విలేకరులు తలూకా సమస్యలపై అనుక్షణం క్రమిస్తానని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు దిశా యాప్ పై అవగాహన కల్పించిన పోలీసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారం): జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల తో పోలీసు అధికారులు, సిబ్బంది నవంబర్ 7న మద్యం, ఇసుక, గంజాయి, కొదిపందాలు , జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.

చీడికాడ మండలం, గుంటినికొత్తూరు బ్రిడ్జి వద్ద ఎస్సై రామారావు కు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఏజెన్సి ప్రాంతం నుండి చీడికాడవైపు వేగంగా వచ్చిన కారు ఆగకుండా వెళ్లిపోవడంతో పోలీసులు వెంబడించడంతో నిందితులు కారు వదిలి పారిపోతున్న క్రమంలో ఇద్దరు నిందితులు పట్టుబడ్డారు. కారును తనిఖీ చేయగా 312 కేజీల గంజాయి లభ్యం అయింది. గంజాయి, కారు, మోటార్ సైకిల్ మరియు రెండు మొబైల్ ఫోన్లు ను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించిన చీడికాడ పోలీసులు.

చోడవరం మండలం, గజపతినగరం గ్రామం, శారదా నది నుండి ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ ఇసుక ను లారీలో రవాణా చేయు క్రమంలో ఎస్సై బి.అప్పలనాయుడు దాడి చేసి నిందితుడిని అరెస్ట్ చేసి లారీని స్వాధీనం చేసుకున్న చోడవరం పోలీసులు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన 43 మందిపై కేసులు నమోదు చేశారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన 13 మంది పై కేసులు నమోదు చేశారు.ప్రజలకు దిశా యాప్పుట్ల అవగాహన కల్పించి,

12,557 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 5,99,879 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,425 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 5 కేసులు నమోదు చేసి, 5గురు నిందితులను అదుపులోనికి తీసుకొని, 1 లీటర్ అక్రమ మద్యం, 23 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసుకున్నారు.అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొబైల్ ప్రచార వాహనం ద్వారా ఆదినారాయణ డిగ్రీ కాలేజ్, తుంపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మహిళా చట్టాలు, పోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ తదితర అంశాలపై వీడియోలు ప్రదర్శించి అవగాహన కల్పిస్తున్న జిల్లా పోలీసులు.

జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలతో దిశాయాప్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా డ్రైవ్ నిర్వహించి, మహిళలు, విద్యార్థిని ల మొబైల్స్ లో డౌన్లోడ్, రిజిస్ట్రేషన్ చేయిస్తున్న జిల్లా పోలీసులు.ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు తమ పరిధిలో ప్రజలకు దిశా యాప్, సైబర్ నేరాలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

మాజీ శాసనసభ, మాజీ శాసనమండలి అధ్యక్షులు పీడితల రంగారెడ్డి జయంతి (నవంబర్ 9)

ఉయన శాసనసభకు స్పీకర్ గా మరియు శాసన మండలి అధ్యక్షులు గా పనిచేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండు సభలకు (శాసనసభ , శాసనమండలి)కి అధ్యక్షులుగా పనిచేసిన ఏకైక వ్యక్తి పీడతల రంగారెడ్డి. గిద్దలూరు శాసనసభ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు శాసనసభకు ఎన్నికైనారు. గిద్దలూరు శాసనసభ నియోజకవర్గం ఏర్పడక మునుపు 1952లో తొలిసారిగా కంభం శాసనసభ నియోజక వర్గం నుండి గెలిచి శాసన సభ్యులైనారు. మొత్తం ఐదు సార్లు శాసన సభ్యులుగా పనిచేసారు. శాసన సభాపతిగా 1972 నుండి 1974 వరకు వీరు పనిచేసారు. ప్రకాశం జిల్లా రాచర్ల మండలం అనుమలవీడు గ్రామానికి చెందిన పీడతల వెంగళ రెడ్డి, పెద్దమ్మ లకు 1917 నవంబర్ 9 న రంగారెడ్డి జన్మించారు. 1937 లో కొత్తపల్లి లోని కాంగ్రెస్ పార్టీ సోషలిస్టు విభాగం నేతృత్వంలో జరిగిన రాజకీయ పాఠశాలలో శిక్షణ పొందారు.1939 లో గిద్దలూరు లో వ్యక్తిగత సత్యాగ్రహాలో పాల్గొని 500 రూపాయలు జరిమానా చెల్లించడంతో పాటు 6 నెలల జైలు శిక్షను అనుభవించారు. 1940 లో కర్నూలు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శిగా ఎన్నికైనారు.1941 లో కాంగ్రెస్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గా పనిచేసారు.1942 లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మూడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు.1948 లో మద్రాసు రాష్ట్ర శాసనసభ్యునిగా ఎన్నికైనారు. 1952 లో ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసన సభకు కంభం నియోజకవర్గం నుండి ఎన్నికైనారు. 1952-55,1955-62 లో శాసన సభకు ఎన్నికైనారు. విశాలాంధ్ర ఏర్పడిన తరువాత పీడతల రంగారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ యొక్క తొలి అధ్యక్షునిగా ఎన్నికైనారు. 1952 -59 వరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు.1960 లో సంజీవయ్య మంత్రివర్గంలో సమాచార మరియు ప్రజాశిక్ష శాఖామాత్యులుగా పనిచేసారు. ఒకప్పటి పాత్రికేయుడిగా ప్రతీ రోజు ప్రెస్ నోట్ తో పాత్రికేయులు బాగా పని కల్పించేవారు. భాషావేత్త అయిన రంగారెడ్డి ఇంగ్లీషు, తమిళం, తెలుగు ,హిందీ మరియు ఉర్దూ అనర్గళంగా మాట్లాడేవారు. 1966లో కర్నూల్ జిల్లా స్థానిక సంస్థలు తరుపున ఏకగ్రీవంగా శాసన మండలికి ఎన్నికైనారు.1968-72 వరకు శాసనమండలి అధ్యక్షులుగా , 1972-1974 వరకు శాసన సభ స్పీకర్ గా పనిచేసారు. 1974-78 రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రిగా పనిచేశారు. 1970 ప దశకపు చివరిలో



ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ మూడు వర్గాలు గా చీలిపోయినప్పుడు, ఇందిరాగాంధీ కి సహేమిరా మద్దతు ను ఇవ్వకూడదని నిశ్చయించుకుని పీడతల రంగారెడ్డి తన వర్గంతో అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న జనతాపార్టీ లో చేరారు. 1978 లో గిద్దలూరు నియోజకవర్గం నుండి జనతాపార్టీ అభ్యర్థిగా శాసన సభకు ఎన్నికైనారు. 1983 లో తెలుగుదేశం ప్రభంజనంలో శాసన సభకు పోటీ చేసి ఓడిపోయారు. 1985 ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసినప్పుడు తెలుగుదేశం పార్టీ ఆయనకు మద్దతునిస్తూ గిద్దలూరు శాసన సభ నియోజకవర్గంలో అభ్యర్థిని నిలబెట్టలేదు. ఆ ఎన్నికలలో గెలిచి రంగా రెడ్డి తరువాత తెలుగుదేశం పార్టీ లో చేరి తాను మరణించే వరకు తెలుగుదేశం లోనే కొనసాగారు. వీరు 1952 , 1955 , 1972 లలో కాంగ్రెస్ పక్షాన , 1978 లో జనతాపార్టీ తరుపున , 1985 లో తెలుగుదేశం మద్దత్తు తో ఇండిపెండెంట్ గా గెలుపొందారు. ఉయనకు సోదరుడు అయ్యే పీడతల రాంభూపాల్ రెడ్డి 1994 లోనూ ,రంగారెడ్డి కుమారుడు విజయ్ కుమార్ రెడ్డి 1999 లోనూ , విజయ్ కుమార్ రెడ్డి భార్య సాయి కల్పన 2001 లోనూ గిద్దలూరు లో గెలుపొందారు. విజయ్ కుమార్ రెడ్డి ఆకస్మిక మరణంతో జరిగిన ఉప ఎన్నికలో సాయి కల్పన గెలిచారు. 2004 లో ఆమె పరాజయం చెందారు. పీడతల రంగారెడ్డి 1989 లో టీడీపీ తరుపున లోక్ సభకు పోటీచేసి ఓడిపోయారు. రంగారెడ్డి గతంలో దామోదరం సంజీవయ్య మంత్రివర్గం లోనూ , తదుపరి జలగం వెంగళరావు కేబినెట్ లోనూ పనిచేసారు. కొంతకాలం పి సి సి అధ్యక్షునిగా ఉన్నారు. రంగారెడ్డి 1991 జులై 1 గిద్దలూరు లో మరణించారు.

డా. జె. వి. ప్రమోద్ కుమార్
9490833108

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి

1000 రోజుల సందర్భంగా మానవహారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కూర్మన్నపాలెం జంక్షన్‌లో చేస్తున్న పోరాటానికి 1000 రోజులు నేటితో పూర్తి అయింది. ఈ సందర్భంగా విశాఖ నగరంలో వామపక్ష పార్టీలు, అఖిలపక్ష కార్మిక, ప్రజాసంఘాల జెఏసి ఆధ్వర్యంలో ఈ రోజు ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద వున్న గురజాడ విగ్రహం వద్ద మానవహారం మరియు నిరసన ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు విశాఖజిల్లా కార్యదర్శి ఆరికెఎస్‌వి. కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం 78వ వార్డు కార్పొరేటర్ డా. బి.గంగారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ గత 1000 రోజుల నుండి పోరాడుతున్న కార్మికులకు, ప్రజానీకానికి అభినందనలు తెలిపారు. స్టీల్‌ప్లాంట్ సాధన కోసం 32 మంది యువ కిషోరులు తమ ప్రాణాలను త్యాగం చేసారన్నారు. 57మంది వామపక్ష పార్టీల ఎమ్మెల్యీలు, ఎం.పిలు, తమ పదవులకు రాజినామా చేసారన్నారు. స్టీల్‌ప్లాంట్ సాధన కోసం రైతులు 26వేల ఎకరాల భూములను తృణప్రాయంగా ఇచ్చారన్నారు. ఇంతటి త్యాగాలతో సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్రంలో నరేంద్రమోడీ ప్రభుత్వం కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టాడానికి ప్రయత్నిస్తుందన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం రాష్ట్రంలో వున్న ప్రజానీకం, కార్మికులు, విద్యార్థులు, యువజనలు, మహిళలు, రైతులు, వ్యవసాయ కార్మికులు పెద్దఎత్తున ఐక్యంగా పోరాడుతున్నారన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయం ఉపసంహరించుకొనే వరకు ఎలాంటి త్యాగాలు కైన సిద్ధంగా వున్నామన్నారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ జయప్రదంగా జరిగిందన్నారు. విద్యార్థి, యువజనులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు, యువజనులు పోరాటానికి దిగితే ఆ పోరాటం తప్పక విజయం సాధిస్తుందన్నారు.

సిఐటియు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శులు ఆర్.కె.ఎస్.వి.కుమార్, అచ్యుతరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అధికార వైసిపి పార్టీ, ప్రతిపక్ష తెలుగు దేశం, జనసేన పార్టీలు స్టీల్‌ప్లాంట్‌ని అమ్మేస్తామన్నా మోడీ ప్రభుత్వానికో అంటకాగుతున్నాయన్నారు. ఈ పార్టీలకు ఏ మాత్రం చిత్తశుద్ధి వున్నా మోడీ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలను కార్మిక, ప్రజా సంఘాలను కలుపుకొని స్టీల్‌ప్లాంట్ రక్షణకోసం పోరాడాలన్నారు. ఈ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక, కర్షక సంఘాల ఆధ్వర్యంలో నవంబరు 26,27,28 తేదీల్లో మహా ధర్నా 72 గంటల పాటు జరుగుతుందన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేవరకూ ఎన్ని రోజులైనా ఈ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపోరు నాయకులు దేవా, ఎఐసిటియు నాయకులు కె.శంకరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి పి.లక్ష్మి, తిరుపతిరావు, సిఐఎటియుఐ నాయకులు వెంకటలక్ష్మి, లక్ష్మి, ఐద్వా నాయకులు బి.పద్మ, వరలక్ష్మి, మణి, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బేగం, సిపిఎం, సిపిఐ నాయకులు బి.జగన్, బి.ఈశ్వరమ్మ, ఎం.సుబ్బారావు, క్షేత్రపాల్, చంద్రశేఖర్, ఎన్.కె. రెహ్మన్, సిఐటియు, ఎఐటియుసి నాయకులు జ.అప్పలరాజు, వై.రాజు, చంద్రమౌళి, వెంకటరావు, పి.మణి, ఎం.మన్మధరావు, బి.వెంకటరావు, జె.డి.నాయుడు, కె.సత్యబాబునాయ్, జ. వామనమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు నడిపే వారు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ ఐ లక్ష్మణ రావు ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాలు మేరకు కొత్తకోట మెయిన్ రోడ్డు సెంటర్ లో వాహనదారులు కు అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి కచ్చితంగా హెల్మెట్ వాడాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, ఒక ద్విచక్ర వాహనం మీద ముగ్గురు వెళ్ళారాదని, లైసెన్సు లేని వాళ్ళకి, పిల్లలు కి వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. వాహనాలు సంబంధించిన పత్రాలు అన్ని సక్రమంగా ఉండాలన్నారు.పెద్ద వాహనాలు నడిపే వాళ్ళు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, నిషేధిత రికార్డు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.వాహనాలు నడిపే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని తెలిపారు.ఈ కార్యక్రమం ఏ ఎస్ ఐ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజా వినతులకు నిర్ణీత కాలంలో పరిష్కారం చూపాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్నకు చెబుదాం వేదికగా ప్రజల నుంచి వచ్చే వినతులకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని, సంతృప్తికర రీతిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఆదేశించారు. మహారాణిపేట తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న టర్నర్ చౌల్ట్రీ కల్యాణ మండపంలో బుధవారం మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.ఎస్. విశ్వనాథన్, ఆర్డివో హుస్సేన్ సాహెబ్, జివిఎంసి అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం అయ్యారు.

స్థానిక మక్కా మసీదు పరిధిలోని బరియెల్ గ్రౌండ్ స్థలానికి ప్రత్యామ్నాయంగా మరొక చోట స్థలం ఇవ్వాలని ముస్లిం పెద్దలు ఎనితి నమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ఆనందపురం మండల పరిధిలో ప్రత్యామ్నాయ స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కుట్టు మిషన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ పలువురు వినతులు అందించగా తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. తాగునీటి వసతి, కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, రెవెన్యూ, జివిఎంసి పరిధిలోని పలు అంశాలకు సంబంధించిన 20 వినతులను స్థానికులు ఈ సందర్భంగా సమర్పించారు.

కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వాసుపల్లి గణేశ్ కుమార్, జోనల్ కమిషనర్ శివప్రసాద్, తహశీల్దార్ ఆనంద్ కుమార్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ ఫ్లాగ్ పోల్ ను ఆవిష్కరించిన ఐటీ మంత్రి అమర్నాథ్, ఎంపీ సత్యవతి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణంలో స్థానిక బైపాస్ వై జంక్షన్ వద్ద సుమారు రూ. 6.50 లక్షల రూపాయలతో ఎన్టిపిసి అధ్వర్యంలో సిస్సార్ నిధులు తో నిర్మించిన నేషనల్ ఫ్లాగ్ పోల్ ను మంగళవారం సాయంత్రం ఐటీ మంత్రి అమర్నాథ్, ఎంపీ సత్యవతి, జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి, జిల్లా ఎస్పీ కె. వి మురళీ కృష్ణ లు చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఈ నేషనల్ ఫ్లాగ్ ను అనకాపల్లి బై జంక్షన్ లో ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకం ఉందని అన్నారు. ఈ జాతీయ జెండా చూసినప్పుడల్లా ప్రజల్లో దేశభక్తి, జాతి భావం, మహాత్ముని అడుగులు అన్ని గుర్తుకొస్తాయని అన్నారు. మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఎంపీ సత్యవతి నేతృత్వంలో ఏపీటీపీస్ సహకారం తో ఈ నేషనల్ ఫ్లాగ్ పోల్ ఏర్పాటు చేయడంతో మంత్రి అమర్నాథ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనకాపల్లి జిల్లా ముఖ ద్వారమైన బైపాస్ వై జంక్షన్ లో ఈ పోల్ నిర్మించడం సంతోషించ దగ్గ విషయమని అన్నారు. దేశ భక్తి, జాతీయ భావానికి గుర్తు గా ఈ చిహ్నం నిలుస్తుందని కొనియాడారు. అనకాపల్లి ముఖ చిత్రం లో ఈ నేషనల్ ఫ్లాగ్ పోల్ ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. అలాగే ఈ వై జంక్షన్ ను మరింత అభివృద్ధి చెందేలా చూస్తామని అన్నారు.ఈ నేపథ్యంలో లో జిల్లా కేంద్రమైన అనకాపల్లి పట్టణాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దడానికి రోడ్ల విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏపీఐడబ్ల్యూ ఎన్ చైర్మన్ దంతులూరి దిలీప్ కుమార్, వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కె. విష్ణు మూర్తి, ఎంపీపీ గొర్లి నూకాబాబు, వైసీపీ పట్టణ అధ్యక్షులు జానకి రామరాజు, ఎస్. రమణ అప్పారావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు డి. పరమేశ్వర రావు, ఎస్టీపీఎస్ అధికారులు, సిబ్బంది, ఆర్మీ అధికారులు, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676